# విశ్వహిందు

ధార్మిక - సామాజిక మాస పత్రిక

సంపుటి : 28 సంచిక : 3 ఖర-ఫాల్గుణం - నందన-చైత్రం మార్చి - 2012 రూ. 10/-




## తెలుగు నూతన సంవత్సరాది (ఉగాది) శుభాకాంక్షలు

### శ్రీ నందన నామ సం॥ర చైత్ర శుక్ల పాడ్యమి

### (తేది 23-03-2012)







భాగ్యనగరం, వనస్థలిపురం, శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ సముదాయ ప్రాంగణంలో తేది 24.02.2012న "హిందూ సంస్కృతి - దేవాలయాల పాత్ర" అనే అంశంపై జరిగిన సదస్సులో విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యాధ్యక్షులు డా॥ ప్రవీణ్‌భాయి తొగాడియాను ఆశీర్వదిస్తున్న వేదపండితులు. చిత్రంలో శ్రీ అశోక్ కుమార్ గౌడ్ తదితరులున్నారు.


## విశ్వహిందూ పరిషత్

ఆంధ్రప్రదేశ్

హిందవః సోదరాః సర్వే - న హిందుః పతితో భవేత్ ।
మమదీక్షా హిందు రక్షా - మమ మంత్రః సమానతా ॥

# విశ్వహిందు


వ్యవస్థాపనం : 1984

ధార్మిక-సామాజిక మాసపత్రిక

సంపుటి : 28 సంచిక : 3 ఖర-ఫాల్గుణం - నందన-చైత్రం మార్చి - 2012 రూ. 10/-



గౌరవ సంపాదకులు :

**కె.బి. సోమయాజులు**

సంపాదకులు :

**శ్రీ సిహెచ్. లక్ష్మీనాథాచార్యులు**

కార్యనిర్వాహక సంపాదకులు :

**డా॥ వై.వి. కృష్ణకుమారి**

కార్యనిర్వాహక మండలి :

**ఆచార్య కసిరెడ్డి**

**డా॥ బి.మాణిక్యాచారి**

**డా॥ మాళిగ వ్యాసరాజ్**

**పి. కృష్ణారెడ్డి**

**జి. దుర్గయ్య**

**డి.జి.విజయలక్ష్మి**

**ఎం. రాంరెడ్డి**


**ఈ సంచికలో......**


పరిషత్ లేఖ : ఉగాది నుండి శ్రీరామనవమి వరకు.. 2
సంపాదకీయం : దుఃఖ నివారణ.. ........................ 4
ఉగాది ............................................................ 6
హోళికాపూర్ణిమ (హోళి) .................................... 11
నేటి అవసరం గోరక్షణ ...................................... 13
వైదిక సాహిత్యంలో దాగియున్న ........................ 16
బాల హైందవమ్ .............................................. 20
పరమ పూజనీయ డాక్టర్జి జయంతి ...................... 21
పంచబొట్టు సంప్రదాయం ................................ 24
వార్తాహైందవం .............................................. 26
బానిసత్వం పై తిరగబడ్డ అగ్ని కెరటాలు .............. 37
రామనామం జపిద్దాం ........................................ 42
అమరనాథ్ క్షేత్రంగా ప్రకటించాలి ..................... 45
భగవంతుడు ప్రసాదించింది హిందూధర్మం ........ 46
మన అందరి పూర్వీకులు ఒక్కటే ......................... 51
గతం-స్వగతం .................................................. 55
మాతాఅమృతానందమయి .................................. 59



**చందా వివరాలు :**

| | | |
|---|---|---|
| జీవిత సభ్యత్వం | : | రూ. 1000/- |
| వార్షిక చందా | : | రూ. 100/- |
| విడిప్రతి | : | రూ. 10/- |

డిడిలు **విశ్వహిందు** పేరిటనే పంపాలి



చిరునామా :

**విశ్వహిందు**

4-5-212, విజయశ్రీ భవనం

కోఠి, భాగ్యనగర్ - 500 095

ఫోన్ : 24757209, 24757377

vhpnewsap@gmail.com



**ఆయా రచయితల అభిప్రాయాలు వారివే. పత్రిక ఆలోచనా వేదిక మాత్రమే**

పరిషత్ లేఖ

# ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు శ్రీరామ మహోత్సవాలు నిర్వహిద్దాం

**ఆత్మీయ హిందూ బంధువులందరికి, శ్రీ నందన నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు**



**1. అధికారుల పర్యటన :** విశ్వహిందూ పరిషత్ సంరక్షకులు మాన్యశ్రీ అశోక్‌జీ సింఘాల్ ఫిబ్రవరి 10వ తేదిన, ఆర్మూర్ - మామిడిపల్లి, శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి వెళ్ళి, పూజ్య శ్రీమన్నారాయణ చిన్న జియ్యర్ స్వామితో సమావేశమయ్యారు. ఆనాడు నిజామాబాద్‌లో జరిగిన ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశంలో, పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. 11వ తేదీన భాగ్యనగరంలోని శ్రీ గోకరాజు గంగరాజు గారి స్వగృహంలో విలేకరుల, ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశాలలో మాట్లాడారు. డా॥ ప్రవీణ్‌భాయి తొగాడియా 24వ తేదీన మధ్యాహ్నం భాగ్యనగరంలో, సాయంత్రం వరంగల్‌లో జరిగిన ధర్మరక్షానిధి ఉత్సవాలలో ప్రసంగించారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళ, కేరళ రాష్ట్రాల సంఘటనా కార్యదర్శి శ్రీ సుధాంశుమోహన్ పట్నాయక్ 16వ తేది నుండి 20వ తేది వరకు, మాన్యశ్రీ వై. రాఘవులు 20 నుండి 23 వరకు పశ్చిమాంధ్రలో పర్యటించారు.

**2. సంస్థాగత పటిష్టత :** ఈ మాసంలో జిల్లా, ప్రఖండ, నగర సమితులను పునర్వ్యవస్థీకరించు కోవాలి. వివిధ స్థాయిలలో గోరక్ష, ధర్మప్రసార, ధర్మాచార్య సేవ, బజరంగదళ్, మాతృమండలి, దుర్గావాహిని, సంయోజకులను వెంటనే నియుక్తి చేయాలి. ప్రఖండ కేంద్రంగా మన సంఘటనా కార్యాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరింపజేయాలి. జిల్లా స్థాయిలో బాధ్యత గల కార్యకర్తలకు పరిషత్ కార్యపద్ధతి పట్ల అవగాహన కలిగించడానికి అభ్యాస వర్గలు నిర్వహించాలి.

**3. పరిషత్ శిక్షావర్గ :** ఈ సంవత్సరం పశ్చిమాంధ్ర, పూర్వాంధ్ర ప్రాంతాల శిక్షావర్గలు వేరువేరుగా ఉంటాయి. 2012 మే 6వ తేది నుండి 16వ తేది వరకు 10 రోజులు పశ్చిమాంధ్ర శిక్షావర్గ, మెదకు జిల్లా రామాయంపేటలో నిర్వహించబడుతుంది. ఆ సమయంలోనే పూర్వాంధ్ర శిక్షావర్గ నెల్లూరులో జరుపబడుతుంది. ప్రతి ప్రఖండ నుండి ఇద్దరు బాధ్యతగల కార్యకర్తలు మాత్రమే పాల్గొనాలి. అలాగే మాతృమండలి, దుర్గావాహిని సభ్యులు కూడ పాల్గొనునట్లు యోజన చేయాలి. ఇప్పటి నుండే వర్గకు రావలసిన వారి జాబితా తయారుచేసి, వారిని మానసికంగా సంసిద్ధం చేయాలి. జిల్లావారిగా మార్చి చివరి వరకు మొదటి జాబితా, ఏప్రిల్ 20వ తేది వరకు రెండవ జాబితా తయారు చేసి, ప్రాంత కార్యాలయం పంపించాలి.

**4. ఉగాది :** హిందూజాతికి నూతన సంవత్సరం ఉగాది నుండి ప్రారంభం అవుతుంది.

కలియుగాబ్ది 5114 శాలివాహనశకం 1934 శ్రీ నందన నామసంవత్సర చైత్ర శుక్ల పాడ్యమి శుక్రవారం (తేది 23.3.2012) నాడు ఉగాది వస్తుంది. ఆనాడు హిందువుల ఇండ్లపై, దేవాలయాలపై ఓంకారంతో కూడిన కాషాయధ్వజాలు ఎగురవేయాలి. పంచాంగ శ్రవణంలో హిందూధర్మ విశిష్టత గురించి వివరించాలి. ఉగాదినాడు బంధువులకు, స్నేహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపాలి. ఉగాది నుండే కొత్త క్యాలండరును జిల్లావారిగా తయారుచేసి ఆవిష్కరించాలి. (ఆంగ్లేయ సంవత్సరాది జనవరి 1ని నూతన సంవత్సరంగా జరపడం హిందూజాతికి నిషిద్ధం).

**5. శ్రీరామ మహోత్సవాలు :** ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు (తేది 23.3.2012 నుండి 1.4.2012 వరకు) గ్రామ గ్రామాన / బస్తీ బస్తీలో శ్రీరామ మహోత్సవాలు నిర్వహించాలి. అనువైన చోట సీతారాముల విగ్రహాలు ప్రతిష్టించి ఉదయం వ్యక్తిగతంగా, సాయంత్రం సామూహికంగా పూజలు నిర్వహించాలి. నవరాత్రులలో ప్రతి హిందువు "శ్రీరామ జయ రామ జయ జయ రామ" అనే విజయ మహామంత్రాన్ని 108 సార్లు జపించాలి. ప్రతిరోజు సాయంత్రం భజన, పూజ, మహాహారతి నిర్వహించి ప్రసాద వితరణ చేయాలి. సాధూ-మహాత్ములతో ఒక గంట ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేయాలి. వక్తలు తమ ఉపన్యాసాలలో గోహత్య నిషేధం. మత మార్పిడిని అరికట్టడం, మఠ-మందిరాల సంరక్షణ, తీవ్రవాదాన్ని అంతం చేయడం, హిందువుల నుండి చీల్చి ముస్లింలకు ఇవ్వబడిన 4.5 శాతం రిజర్వేషన్లు రద్దు చేయడం, అంటరానితనాన్ని నిర్మూలించడం, సామాజిక సమరసత తదితర అంశాల గురించి వివరించి హిందూ సమాజాన్ని చైతన్య పరచాలి. రాత్రిపూట హరికథలు, సత్సంగం, సామూహిక గీతాపారాయణం నిర్వహించాలి. హిందూ సంస్కృతిని ప్రతిబింబింపజేసే చెక్కభజన, కోలాటం, బుర్రకథ, జానపద కళలు ప్రదర్శించాలి.

పరిషత్ ఉన్న గ్రామాలలో, ఏకల విద్యాలయాలు నిర్వహిస్తున్న స్థలాలలో ఉగాది, శ్రీరామ మహోత్సవాలు నిర్వహించాలి. అలా వీలుకాన్ని చోట్ల 3 రోజులు నిర్వహించాలి. పరిషత్ సమితిలేని గ్రామాలలో ఉగాది నుండి శ్రీరామనవమి వరకు ఏ ఒక్క రోజైన శ్రీరామమహోత్సవం పేరున కార్యక్రమం నిర్వహించాలి.

**6. హనుమత్ జయంతి :** శ్రీనందన నామ సం॥ర చైత్ర పౌర్ణిమ (తేది 6.4.2012) నాడు గ్రామ గ్రామాలలో బజరంగదళ్ ఆధ్వర్యంలో హనుమత్ జయంతి నిర్వహించాలి. హనుమంతుని చిత్రపటాన్ని వాహనంలో ఉంచి, మంగళ వాయిద్యాలతో, భజనలతో ఊరేగింపు నిర్వహించాలి. ఆ తర్వాత బహిరంగ సభ ఏర్పాటు చేసి, హిందూ జాతికి జరుగుతున్న దాడులను వివరిస్తూ, వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలో, మన సంస్కృతిని ఏ రకంగా రక్షించుకోవాలో వివరించాలి.

ఉగాది, శ్రీరామ మహోత్సవాలు, హనుమత్ జయంతి తదితర కార్యక్రమాల ద్వారా హిందూ జాతిలో చైతన్యాన్ని నింపి, మన ధర్మాన్ని సంస్కృతిని కాపాడుకుందాం.

భవదీయ

'విజయశ్రీ" కోఠి-భాగ్యనగరం. **గోల దుర్గయ్య**

తేది : 2012 మార్చి 1 ప్రాంత కార్యదర్శి

# సంపాదకీయం

## దుఃఖ నివారణ

జీవితమంతా దుఃఖమయమే అన్న గుర్తింపుతోనే బౌద్ధమతం అరంభమైంది. అది భౌతికం, మానసికం అని రెండు రకాలుగా కన్పిస్తోంది. జన్మించటం, తద్వారా ఏర్పడే అనేకరకాల చికాకులు, ఆ చికాకుల వలన కలిగే దుఃఖాలు – ఇవన్ని భౌతిక దుఃఖాలైతే, ప్రియ వియోగం, అప్రియ ప్రాప్తి మొదలైనవి మానసిక దుఃఖాలుగా చెప్పుకోవచ్చును. వీటిని నివారించాలంటే ఏం చేయాలి ? అసలు జన్మకి కారణ మేంటి? అని ఆలోచిస్తే వచ్చే సమాధానం ఇది – మొదటిది : జన్మించాలన్న కోరిక – ఇది భవతృష్ణ ; రెండవది : ప్రియమైన వాటిని అనుభవించాలన్న కోరిక – ఇది కామతృష్ణ; మూడవది : సకలైశ్వర్యాలలో తులతూగాలన్న కోరిక ఇది విభవ తృష్ణ, మొదటిది మన చేతిలో లేదుగాని మిగిలిన రెండు మానవుల అధఃపతనానికి రాసబాటలు. విదేశీయుల పాలనకు ముందు భారతాన్ని పాలించిన రోజుల కాలం స్వర్గయుగమని మనం చరిత్రలో చదువుకున్నాం. ఆ కాలాన్ని గాని, ఆ రాజుల పాలనా దక్షత గురించి గాని ఇక్కడ విశ్లేషించటం లేదు. ఇప్పుడు, ప్రస్తుత కాలంలో అంటే అస్వతంత్ర భారతదేశం స్వతంత్రంగా మారాక, మనని మనమే పరిపాలించుకుంటున్నామన్న భ్రమలో ఉన్న మనం కనీసం కొన్ని విషయాలనైనా విశ్లేషించుకుంటే దుఃఖ కారణాలుకొన్నైనా అర్ధమవుతాయి.

పైన చెప్పిన కామ తృష్ణ, విభవ తృష్ణలలో పీకల లోతు మున్గిపోయిన మన రాజకీయ నాయకులు, వారి ఆగడాలు, దేశాన్ని పీల్చి పిప్పిచేస్తున్న వారి అమానుషత సామాన్య జీవుల జీవితాన్ని నిరాశలో ముంచేస్తున్నాయి. సామాన్య వ్యక్తులలో భవతృష్ణ క్రమంగా తగ్గిపోతూంటే నాయకులలో కామవిభవ తృష్ణలు రోజురోజుకీ పెరిగి పోతున్నాయి. ప్రపంచమే అర్థంగాని వయస్సులో ఉన్న ఆడపిల్లల మీద జరిగే వికృత చర్యలు ప్రభుత్వాన్ని కదిలించడం లేదు. సామాన్యులు గుండెమీద చేయి వేసుకొని నిశ్చింతగా నిద్రించే సమాజాన్ని నిర్మించాలన్న కనీస జ్ఞానం లేని నాయకులు సామాన్యుల గుండెలు ఆగిపోయే పనులు చేస్తున్నారు. నెలకి సరిపడా కనీసావసరాలు కొనుక్కొవాలంటే మధ్య తరగతి మహిళలు ఈనాడు ఆలోచిస్తున్నారు. కొనే వస్తువులలో దేనిని వచ్చేనెలకు వాయిదా వేద్దామా అని ఆలోచించే పరిస్థితి ఉంది నేడు. ఎండాకాలం ఇంకా తొంగి చూడకముందే నీటి గురించి జాగ్రత పడవలసిన అవసరం ఏర్పడింది.

పుట్టినప్పుడు కుటుంబ నేపథ్యం ఎటువంటిదైనా రాజకీయ నాయకుల అవతారం ఎత్తాక క్షణంసేపు కూడా ఏసి లేకుండా బతకలేని నాయకులకు ప్రజల చెమట వెనుక గల పరిస్థితి అర్థం అవుతుందా ? దేశ సంపదకు కారణ భూతులైన కార్మిక శ్రామిక వర్గానికి లేని రక్షణ కవచం నాయకుల చుట్టూ కన్పిస్తుంది. రక్షణ వలయం లేకుండా బయటకు రాలేని పిరికి వాళ్ళా ప్రజల దుఃఖాన్ని నివారించేది ? ఎంత సిగ్గుచేటు? తమ జీవన విధానం ప్రజలకి ఆదర్శప్రాయంగా ఉండాలన్న ఇంగిత జ్ఞానం లేని ఈ నాయకులు తమ శరీరాన్ని, ఖజానాని పెంచుకోవడమే తప్ప చేసిన, చేస్తున్న సమాజసేవ ఏముంది? మనుషుల ప్రవర్తనని పక్కనపెట్టి, కులాలతో ఏర్పడుతున్న రాజకీయ సమీకరణాలని ఇంకా ఎంతకాలం భరించాలి ?

ఎన్ని ప్రభుత్వాలు మారినా పరిస్థితిలో మార్పులేదు. గుంటలు, గతుకులు, రోడ్లమీద అడ్డంగా వెలసిన అక్రమకట్టడాలు, దుకాణాలు అదేమిటని ప్రశ్నిస్తే ఎన్‌కౌంటర్‌లు. ఇదంతా ప్రజలనుభవించే దుఃఖం కాదా! దీనికి కారణం ఎవరు ? సింధు నాగరికత గురించి చదువుకున్నాం. కాని ఏం లాభం ? చరిత్ర నుంచి నేటి ప్రభుత్వం ఒక్క అంశం కూడా నేర్చుకోవడం లేదు; అర్థం చేసుకోవడం లేదు ; ఆచరించడం లేదు. ప్రజాధనంతో లెక్కలేనన్ని సార్లు సరదాగా విదేశాలకి వెళ్ళివచ్చే నాయకులు, అక్కడి వసతులలో కనీసం ఒకటి రెండు కూడా ఇక్కడ అమలుపరచడంలేదు.

కాని ప్రజాబలం ప్రజాశక్తి ముందు ఎట్లాంటి ప్రభుత్వంకూడ తలవంచవలసినదే, నిగ్రహం కోల్పోయి, ఆగ్రహం చెందిన సామాన్యప్రజల ఉద్యమాల ముందు మహామహా ప్రభుత్వాలే కాలికి బుద్ధి చెప్పాయి. ప్రపంచ చరిత్ర చదివిన ఎవరికైన ఈ విషయాలు అర్థమవుతాయి. మన రాజకీయులకి మనదేశ చరిత్రే సరిగ్గా తెలయదు. ఇక ప్రపంచ చరిత్ర ఏం అర్థమవుతుంది ? తామేపార్టీ సభ్యులమో, ఆ పార్టీ ఏ పరిస్థితులలో రూపుదిద్దుకుందో వారికే తెలియదు. కాలానుగుణంగా అందులో వచ్చిన మార్పులు చేర్పులు తెలియవు. కాని పార్టీ గొప్ప తనం గురించి అసందర్భంగా మాట్లాడే ఈ రాజకీయుల అజ్ఞానానికి జాలిపడాలో, చీదరించుకోవాలో అర్థంకాదు.

ప్రజలు తమ దుఃఖ నివారణకు తామే నడుం బిగించాలని నిశ్చయించిననాడు, వారిలోఉద్యమించాలన్న కోరిక రూపుదిద్దుకోకముందు ఇప్పటి ఈ ప్రభుత్వం కళ్ళుతెరవాలి. నిజమైన ప్రజాసంక్షేమ కార్యక్రమాలని నిజాయితిగా అమలు పరచాలి. లేదా ప్రజలలో అస్పష్టంగా కదలుతున్న ఆలోచనలకు రూపం ఏర్పడుతుంది. అప్పుడు ప్రభుత్వం కళ్ళు అప్పగించి చూడటం మినహా చేసేదేముండదు. కాబట్టి సమాజంలో దుఃఖ నివారణకు ఎవరి వంతు కృషి వారే చేయడం శ్రేయస్కరం.

# ఉగాది

## (నందన సంవత్సరాది తేది. 23.3.2012)

- పరవస్తు సుందర్



అనంతమైన కాలపరిమాణంలో మనిషి ఆయుర్దాయం చాలా తక్కువ. కాలచక్రంలో తన ఉనికిని గుర్తించటం కోసం మనిషి కొలమానం ఏర్పరచుకున్నాడు. సూర్యుని సంచారానుసారం సౌరమానమని, చంద్రుని సంచారానుసారం చాంద్రమానమని, బృహస్పతి సంచారానుసారం బార్హస్పత్య మానమని కాలానికి కొలమానాలు ఏర్పడినాయి. ఆయా కొలమానాల్లో అనంతమైన కాలాన్ని యుగాలుగా విభజించుకోవటం జరిగింది. ఋతువులు కాలచక్రంలోని ఆకులు కనుక కాలప్రమాణంలో వీటి ప్రాముఖ్యం ఎక్కువ. రేయింబవళ్ళు సమానంగా వుండే విషువత్ కాలం వసంత కాలంలో ఆరంభమవుతుంది. అరవై సంవత్సరములు కలిపితే ఒక ఆవృత్తి అవుతుంది. ఒక్కో ఆవృత్తి "ప్రభవ" మొదలుకొని "అక్షయ" నామ సంవత్సరం వరకు అరవై సంవత్సరములున్నవి. మనిషి తన జీవిత కాలంలో ఒక్కసారో, రెండుసార్లు మాత్రమే ఒక పేరుగల సంవత్సరాన్ని చూడగలడు.

ఆదిదేవుడైన బ్రహ్మ ఈ చరాచర సృష్టిని చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ప్రారంభించాడని అదే సంవత్సరాదిగా భావింపబడుతోందని చతుర్వర్గ చింతామణి అన్న గ్రంథంలో చెప్పబడింది. చాంద్రమానాన్ని పాటిస్తున్న తెలుగువారు ఈ రోజును ఉగాదిగా పరిగణిస్తారు.

సృష్టి పుట్టినరోజు "ఉగాది" పండుగ అయితే ఈ ఉగాది వయసెంత? మనం చైత్ర శుద్ధ పాడ్యమిని సృష్టి పుట్టిన రోజు పండుగగా చేసుకుంటూ ఏ సంవత్సరానికి ఆ సంవత్సరాన్ని కలుపుకుంటూ ఈ సృష్టి వయస్సును గుణిస్తే ఈ "నందన" నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమిని ఈ సృష్టి ప్రారంభమయిన 1972949113వ

పుట్టిన దినంగా పరిగణించాలి. ఈ సృష్టి పరిమాణం 432 కోట్ల సంవత్సరాలు. అందులో నేటికి 1972949112 సంవత్సరాలు గడిచి 113వ సం॥లో ప్రవేశించామనుకోవాలి.

కాలచక్రం తిరుగుతూ సంవత్సరానికోసారి ఆగి పేరు మార్చుకొని మళ్ళీ మళ్ళీ తన గమనంలో విలీనమైపోతుంది. అలా ఈసారి వచ్చిన తెలుగు సంవత్సరమే "నందన" నామ సంవత్సరం.

మనకున్న పండుగలన్నీ ఒక ఎత్తయితే "ఉగాది" ఒక్కటీ ఒక యెత్తు. ఇది మానవునికి–ప్రకృతికి సంబంధించిన పండుగ. ప్రకృతిమాత పులకింతల్ని చూసి, కోయిలలు మధురంగా గానం చేసే పండుగ. నెమళ్ళు లేచి నర్తించే పండుగ. మోడువారిన జీవితాలు, మోడువారిన చెట్లు జీవం పోసుకొని పునర్జన్మనొంది మళ్ళీ కొత్తగా చివురించే పండుగ. తెలుగు ప్రజలు గర్వించే పండుగ. తెలుగు జాతి సంప్రదాయాలు ఇనుమడించే పండుగ. మనజాతి, ధర్మ సంప్రదాయాలకు అద్దం పట్టిన పండుగ. అందరి మనసుల్నీ ఆనందమయం చేసి, మనోగత ఈతి బాధల్ని మరపించి లాలించే పండుగ. అందుకే ఉగాది అంటే అందరికీ ఆనందం!

పురుషసూక్తం ప్రకారం, "వసంతో అస్యా, సీదాజ్యం, గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః" అనగా ఈ సమస్త సృష్టిని ఒక యజ్ఞంగా భావించి చెప్పారు. సమస్త సృష్టి అనే యజ్ఞాన్ని ప్రేరేపించే ఆజ్యం వసంతం, గ్రీష్మం సమిధ, శరత్తు హవిస్సు, ఈ రకమైన సృష్టి యజ్ఞ సుసంపన్న కారణమైన వసంతం ప్రథమ ఋతువై సంవత్సరాది అయింది. ఋతువులలో తొలిదైన వసంతంలో తొలిదినం ఉగాది. ఋతువులలో తొలిదైన వసంత ఋతువు, మాసాలలో తొలిదైన చైత్రమాసం, పక్షాలలో తొలిదైన శుక్లపక్షం, తిథులలో తొలిదైన పాడ్యమి, ఇవన్నీ కలసి వచ్చిన రోజు సంవత్సరాది. ఈ సంవత్సరం ఉగాది మార్చి 23 వ తేదీ శుక్రవారం వస్తున్నది. ఈ ఉగాదిన వచ్చే సంవత్సరం పేరు. "నందన" నామ సంవత్సరం.

**ఉగాది పండగనెలా జరుపుకుంటారు? :–** ఉగాది పండుగకు ముందురోజునే, మామిడి, వేపాకులను సేకరించి, తెల్లవారగానే తోరణములుగా గుచ్చి వీధి బంధములకు, పసుపు కుంకుమలు పట్టించి, గడపలకు ఆ రెండింటిలోనూ చుక్కలు అద్ది, వీధిలో కళ్ళాపి చల్లి ముగ్గులు వేసి తోరణములు కట్టి అలంకరించటం ప్రథమ కర్తవ్యంగా భావిస్తారు. ఆ రోజు ఉదయమే తైలాభ్యంగన మంగళ

స్నానాలాచరించి కొత్తబట్టలు లేదా పరిశుభ్రమైన బట్టలు ధరిస్తారు. పూజాగృహంలో ఇష్టదైవాలకు షోడశోపచార పూజ సమర్పించి, దేవుని ముందర ఆ సంవత్సర పంచాంగాన్ని ఉంచి దానిని కూడా పూజించి షడ్రసోపేతమైన ఉగాది పచ్చడిని తయారుచేసి సంవత్సరాది దేవతకు నివేదించి అనంతరం ఆ పచ్చడి ప్రసాదాన్ని ప్రప్రథమంగా సపరివార బంధు మిత్రులతో కలిసి స్వీకరిస్తారు. ఆ రోజు సాయంత్రం "పంచాంగ శ్రవణం" అనే విశేష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు.

**ఉగాది పచ్చడి విశిష్టత :-** ఉగాది పచ్చడిలో కొత్తబెల్లం, కొత్త చింతపండు, మామిడిపిందె ముక్కలు, ఉప్పు, వేపపూత, పచ్చిమిరపకాయలు చేర్చి, తీపి, పులుపు, వగరు, ఉప్పు, చేదు, కారం అనే ఆరు రుచులను కలిపి వసంతకాలంలో ప్రకృతి ప్రసాదించిన ఈ క్రొత్త పదార్థాలను ఆరగిస్తాం. ఈ పచ్చడిని సంవత్సరాదితో ఆరంభించి పూర్ణిమాంతం వరకూ ప్రతి నిత్యం సేవిస్తే అనేక మొండి వ్యాధులు ఉపశమించుటమే గాక, కాలానుగుణంగా సంతరించే వాత, పిత్త, కఫ రోగములు హరిస్తాయని ఆయుర్వేద శాస్త్రం తెలుపుతుంది. అయితే ఈ కాలంలో పండుగనాటి ఒక్కరోజున మాత్రమే ఈ పచ్చడిని సేవించటం మనం గమనించవచ్చు. ఉగాదితో ఆరంభించి "వసంత నవరాత్రి" ఉత్సవాన్ని ఆచరించటం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ నవరాత్రులలో చేసే ధ్యానం - పూజలు, ఔషధీయుక్త ప్రసాదాలు మానవునికి కొత్త సంవత్సరంలో ఎదుర్కొనబోయే ప్రకృతి, మానసిక వైపరీత్యాలకు ప్రతిక్రియగా పనికి వస్తుందంటారు పెద్దలు.

**పంచాంగ శ్రవణం - పండుగనాటి ప్రత్యేకత:-** ఉగాది పండుగనాడు ప్రధానంగా చేసే కార్యక్రమాలలో ''పంచాంగ శ్రవణం'' అతి ముఖ్యమైనది. ఆనాడు సాయంకాలంలో దేవాలయంలోగానీ, రచ్చబండమీదగానీ పండితులు, సిద్ధాంతుల సమక్షంలో నూతన సంవత్సరం యొక్క శుభాశుభాలు తెలుసుకొని తదనుగుణంగా నడచుకోవడటానికి ఈనాడే అంకురార్పణ గావించవలెనని చెప్పబడింది.

"పంచాంగం" అంటే, తిథి, వార, నక్షత్ర, యోగ, కరణం అనే అయిదు అంగములు కలది. పంచాంగ శ్రవణం వల్ల మానవులకు గంగాస్నానం వల్ల లభ్యమయ్యే ఫలితం లభిస్తుంది అంటారు సిద్ధాంతులు.

పంచాంగ శ్రవణం చేసిన వారికి సూర్యుడు శౌర్యాన్ని, ఇంద్రుడు ఇంద్ర సమాన విభవాన్ని, కుజుడు శుభాన్ని, శని ఐశ్వర్యాన్ని, రాహువు బాహుబలాన్ని, కేతువు

శుభాధిక్యతను కలుజేస్తారని ఆర్షవాక్యం. అంతేగాక పంచాంగము ద్వారా తిధిని తెలుసుకొనుట వలన సంపద, వారము తెలుసు కొనుట వలన ఆయుర్ధాయాభివృద్ధి, నక్షత్రమును తెలుసుకొనుట వలన పాపక్షయము, యోగమును తెలుసుకొనుట వలన రోగనివారణము (ఆరోగ్యము లభించుట), కరణము తెలసుకొనుట వలన కార్యసిద్ధిపొందగలరని, పంచాంగ శ్రవణఫలాన్ని మనపూర్వులు, ఋషులు తెలిపియున్నారు.

సంవత్సరాది, మన మొదటి పండుగ రోజున ఏ విధంగా సుఖసంతోషాలతో జరుపుకుంటే ఆ సంవత్సరమంతా అదే విధంగా జరుగుతుందని తెలుగువారి నమ్మకం. అందుచేతనే వున్నంతలో ప్రతి ఒక్కరూ ఉగాది రోజును సంతోషంగా గడవడానికి ప్రయత్నం చేయాలి. ఇక సంవత్సరమంతా సర్వశుభాలు వాటంతట అవే వస్తాయి. ఈ ఉగాది నాడు వచ్చే "నందన" సంవత్సరాన్ని ఘనంగా, ఆనందంగా స్వాగతిద్దాం! "సర్వేజనాః సుఖినోభవంతు, సమస్త సన్మంగళాని భవంతు" అని పరమాత్మను ప్రార్థిస్తూ కోరుకుందాం. తదనుగుణంగా మనమంతా నడుచుకుందాం!

## విశ్వహిందు - జీవిత సభ్యులు

**1. శ్రీ కొలిశెట్టి శ్రీనివాస్**
ఇం.నెం. 3-12-92/127
రాక్ డౌన్ కాలనీ, రోడ్ నెం. 1
4వ క్రాస్, మన్సూరాబాద్
ఎల్.బి.నగర్, హైదరాబాద్ - 500058



**2. శ్రీ తిరుపతయ్య,** ఎ.డి.ఇ.
ఇం.నెం. 7-4-22/36
ఓంకార్ నగర్, బైరామల్‌గుడ
హైదరాబాద్ - 500074



**3. శ్రీ ఆకెళ్ళ హేమకాంత ప్రభాకర రావు**
13-1-47/1, వీణాపురి నగర్,
మల్కాజ్‌గిరి, హైదరాబాద్ - 500047



# హోళికా పూర్ణిమ (హోలీ)

**- డా. అనంతలక్ష్మి**

రంగుల పండుగగా ఆనందోత్సాహాలతో అందరూ జరుపుకునే పండుగ హోలీ. ఒకప్పుడు ఉత్తరదేశంలో ప్రచురంగా ఉండే ఈ పండుగ ఇప్పుడు ప్రాంతీయ భేదాలని అధిగమించింది. దానికి కారణం ఈ పండుగకు ఉన్న పురాణ ప్రాశస్త్యం. వివిధ పురాణాలలో ఈ హోలీ పండుగ గురించిన ప్రస్తావన ఉంది. గాథాసప్తశతిలోను, వాత్సాయనుని కామసూత్రంలోను, మహాకవి కాళిదాసు మాళవికాగ్నిమిత్రంలోను హర్షవర్థనుని నాగావళి గ్రంథంలోను ఉంది. దీన్ని "పాల్గుణోత్సవం" మదనోత్సవం, మధూత్సవం, కామునిపున్నమి, కామదహనం, వసంతోత్సవం మొదలైన పేర్లతో పిలుస్తారు.

తారకాసుర సంహారం చేయగలవాడు జన్మించాలని, శివుని తపస్సు భంగం చేసిన మన్మధుని శివుడు తన మూడోకంటి మంటతో భస్మం చేసిన రోజు, మన్మధుడు దహించబడినా, తరువాత శివుడు పార్వతిని చేపట్టడం కుమారస్వామి జననం తారకాసుర సంహారం జరిగాయి. మన్మధుని దహించిన ముక్కంటి రతీదేవి ప్రార్థనకు కరిగి, ఆమెకు మాత్రం సశరీరంగా కనిపిస్తాడని వరం ఇచ్చాడు. వెంటనే రతీదేవీ తనకు మాత్రమే కనిపించిన ప్రాణనాథుని పూజించింది. ఆనాటి నుండి ఆ సంఘటన జరిగిన ఫాల్గుణ పూర్ణిమ నాడు మన్మధుని పూజించటం ఆచారమయింది. తన శరీరాన్ని త్యాగంచేసి దేవకార్యం సఫలం చేసిన మహానుభావుడు కదా! అంతకు ముందు కామదహనం చేస్తారు. అంటే కోరికలను జయించటం. కోరికలను జయించిన స్థితి వస్తేనే, దేహాతీతమైన అంటే భౌతికతను అధిగమించిన స్వచ్ఛమైన ప్రేమ లభిస్తుంది. అది అనుభవించటానికి తగినకాలం ఇక రాబోయే వసంతఋతువు. ఒకరకంగా హోలీపండుగ వసంతానికి ఆహ్వానం వంటిది. ఉత్తరభారతంలో హోలీ పండుగకు సంబంధించిన గాథలు మరి రెండు ప్రాచుర్యంలో ఉన్నాయి.

పూర్వం 'హోళిక' అనే రాక్షసి పిల్లలను చంపి తినేది. రాజు ఆ రాక్షసినేమీ చేయలేక, రోజుకొక పిల్లవాడిని ఆహారంగా ఇస్తాను విచ్చల విడిగా పిల్లలను చంపవద్దని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఒక వృద్ధురాలు తన ఏకైక మనువడిని ఇవ్వటానికి

ఇష్టపడక, ఒక మహర్షిని మార్గం చూపమని ప్రార్థించింది. ఆయన దివ్యదృష్టితో చూచి ఆ రాక్షసి బలహీనత కనిపెట్టాడు. ఆ వృద్ధురాలితో ఇలా చెప్పాడు. "ఆ రాక్షసి తిట్లను సహించలేదు. కనుక అది రాగానే పిల్లలందరూ చేరి నోటికి వచ్చినట్టు నీచంగా తిట్టండి. ఆ తిట్లకి తట్టుకోలేక ఆ రాకాసి చచ్చిపోతుంది. నీ మనుమడే కాదు, ఆ రాజ్యంలోని పిల్లలందరూ రక్షించబడుతారు." వృద్ధురాలు ఈ విషయం ఊరిలోని వారందరికీ చెప్పి, పిల్లలను సిద్ధంగా ఉంచింది. రాక్షసి రాగానే అందరూ పిల్లలు యధేచ్ఛగా, అసభ్యంగా తిట్టటం ప్రారంభించారు. భరించలేక హోళిక మరణించింది. సంతోషంతో ప్రజలందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వేడుక చేసుకున్నారు. అది ఫాల్గుణ పూర్ణిమ నాడు జరిగింది. అందుకని ఆనాడు రంగులతో సంబరాలు చేసుకోవటం అలవాటుగా మారింది. రంగులు చల్లుకుంటున్నప్పుడు తిట్లకి ఉండే శక్తిని వాటిని ఎంత జాగ్రత్తగా ఉపయోగించాలో, గుర్తుచేసుకోవలసి ఉంది.

మరొకగాథననుసరించి హోళిక హిరణ్యకశ్యపుని సోదరి. ఆమెకు ఎన్నో విశిష్టశక్తులున్నాయట. అగ్ని ఆమెను దహించదు. హిరణ్యకశ్యపునికీ సంగతి తెలుసు. కనుక ప్రహ్లాదుని అగ్నిలో పడవేసి దహించాలనుకున్నప్పుడు హోళిక సహాయం తీసుకున్నాడు. హోళిక ఒడిలో ప్రహ్లాదుని కూర్చుండ బెట్టి అగ్నికి ఆహుతి కమ్మని ఆజ్ఞాపించాడు. హిరణ్యకశ్యపుని ఉద్దేశం ప్రహ్లాదుడు అగ్నికి ఆహుతి అయి, హోళికను అగ్ని దహించదు కనుక ఆమె ఎటువంటి ఇబ్బందిలేక అగ్ని నుండి వెలువడుతుంది అని. కాని, విష్ణుభక్తి కారణంగా ప్రహ్లాదుని అగ్ని ఏమీ చేయలేదు కాని, హోళికమాత్రం అగ్నికి ఆహుతి అయిపోయింది. అది ఫాల్గుణ పూర్ణిమ. కనుక ఆనాడు హోళిక పేరు మీదుగ పండుగ జరుపుకోవటం ఆచారమయింది.

కామదహనం ఇతి వృత్తంలోకాని, హోళిక ఇతివృత్తంలో కాని ముఖ్య ఘట్టం అగ్నికి ఆహుతి అవటం–అది కోరికలు కావచ్చు. రాక్షస ప్రవృత్తి కావచ్చు. దీనికి ప్రతీకగానే హోళీపండుగ జరుపుకునే ముందురోజు రాత్రి కామదహనం అనే పేరుతో పెద్ద పెద్ద మంటలు వేసి పనికిరాని వస్తువులన్ని అందులోవేస్తారు. కోరికలనే రాక్షస ప్రవృత్తిని దహించగల సమర్థులం కాదు కనుక, వాటికి, అటువంటి వదలవలసిన దుర్గుణాలకి ప్రతీకగా పనికిరాని వస్తువులను దహించటం చేస్తారు.

ఉత్కళ, వంగ రాష్ట్రాలలో ఫాల్గుణ పూర్ణిమను డోలాపూర్ణిమ అని అంటారు. ఈనాడు బాలకృష్ణునికి డోలోత్సవం చేస్తారు. అంటే శ్రీ కృష్ణుని ఊయలలో వేసి ఊపే ఉత్సవం. ఇది ఎంతో కన్నుల పండువగా ఉంటుంది. అటు వంటి దృశ్యాన్ని చూస్తే, ఇహపరాలు రెండు సిద్ధిస్తాయట!

ఇంకా ఫాల్గుణ పూర్ణిమ ఘనతను చెప్పే అంశాలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. మధుర మీనాక్షి తపస్సు పూర్తి అయి సుందరేశ్వరుని వివాహమాడిన రోజని, లక్ష్మీదేవి జన్మదినం అని, తారకాసురసంహారం జరిగిన రోజని.

అయితే ఈ గాథలలో ఎక్కడా కూడా రంగులు చల్లుకోవటం గురించిన ప్రస్తావన లేదు. ఎప్పటి నుండి ఈ పద్ధతి మొదలయిందో సరిగా తెలియదు. ఈ ఆచారం వెనుక ఉన్న శాస్త్రీయత తెలియవలసి ఉంది. దీనిని వసంతోత్సవం అని కూడ అంటారు. అలా అనటానికి వసంతం చల్లుకునే సంప్రదాయం కారణంకావచ్చు. నిజానికి హోలీసమయానికి దక్షిణాదిన వసంత ఋతువు ప్రారంభం కాదు. ఉత్తరదేశంలో మొదలవుతుంది. పసుపుసున్నం కలసి ఎర్రగా ఉన్న నీరు వసంతం. ఈ శుభ ప్రథమైన నీటిని పరస్పరం చల్లుకోవటమే వసంతమాడటం. ఈ వసంతం నీరు పసుపుతో మాత్రమే కాకుండా మోదుగ పూలతోను, మరికొన్నిరకాలైన పూలతోను, తయారుచేసే పద్ధతి ఉంది. పూలు, బుక్కాలు చల్లుకోవటం అనే మాట వింటాం. ఈ బుక్కా అంటే పుప్పొడి కావచ్చు. "పూలు" తో కలసిన జంటపదం కదా! ఇప్పుడు బుక్క అనే పేరుతో ముదురు గులాబీ రంగు పొడి లభిస్తుంది . ఈ పొడిని పొడిగానే చల్లుకోవటం ఉంటుంది. శుభద్రవ్యాలు చల్లుకోవటం శుభాన్ని అశించటం, విస్తరించటంగా చెప్పుకోవచ్చు. ఇప్పుడు సహజమైన రంగులు కాక, కృత్రిమ రసాయనాలను వాడటం అనారోగ్యంపాలు కావటం విచారకరం. విజ్ఞులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవటం మంచింది.

శిథిల శిశిరానికి వీడ్కోలు పలికి, వసంతానికి ఆహ్వానం పలికే రంగుల పండుగను అన్ని దేశాలవారు జరుపుకుంటారు. సమయం, సందర్భం, పద్ధతి మారవచ్చు కాని, అన్ని దేశాలలోను ఇది ఆనందోత్సాహాలకి సంకేతమే.

# నేటి అవసరం గోరక్షణ-గోసంవర్ధనం

**- మూలం: పూజ్య సంత్ శ్రీ రాజేంద్రదాస్ జీ మహారాజ్**

(గత సంచిక తరువాయి 6వ భాగం) **భావానువాదం: 'మంజీరా'**

దేశీయ ఆవు యొక్క పేడ కూడా ఎంతో ఉపయోగకరం. అలాగే మూత్రం కూడా. ఆవు నుండి లభించే ప్రతి పదార్థమూ ఎంతో ప్రయోజనకారి. దేశీయ, ఆవుపాల యొక్క మహిమను ప్రజలకు చక్కగా వివరించి, నచ్చచెప్పి విస్తృత ప్రచారం జరపాలి. అంతేకాదు ఆవుపాలు ఓజో వర్ధకము కూడా అంటే శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

ఇలా మనం గోవును హృదయంలో నిలుపుకున్నప్పుడు ఈ దేశంలో గో హత్య కళంకము సర్వదా రూపు మాసిపోయే రోజు చేరువయ్యినట్లు భావించాలి. మనం గోవుల మధ్యలో ఉండాలి. గోవు మనషుల దారిద్ర్యాన్ని సంపూర్ణంగా తుడచి వేయగలదు. గోవుకు సేవ చేయడం వల్ల తమను ఆశ్రయించిన గోసేవకుల అజ్ఞానాన్ని, వివేకాన్ని పూర్తిగా మాపి వేయగలదు గోవుతల్లి. గోవే గొప్ప పుణ్య తీర్థం. అపవిత్రతను చెరిపివేయగల శక్తి గోవుకు ఉంది. గోవు లక్ష్మీదేవి ప్రతి రూపం. కనుక దారిద్ర్యాన్ని దూరం చేస్తుంది. సకల తీర్థాలు గోవులోనే ఉన్నాయి. సంపద, సమృద్ధి, లక్ష్మి గోవు రూపంలో భద్రమైనాయి. మహాభారతం యొక్క అనుశాసన పర్వంలో గోవు మహిమ ఇలా పేర్కొనబడింది.

**"గోభి స్తుల్యం న పశ్యామి ధనం కించిదహోచ్యుత ।**
**కీర్తనం శ్రవణం దానం దర్శనం చాపి పార్థివ ।**
**గవాం ప్రశస్యతే వీర సర్వపాప హరం శివం ।**
**గావో లక్ష్మ్యాః సదామూలం గోషు పాప్మాన విద్యతే ।**
**అన్నమేవ సదాగావో దేవానాం పరమం హవిః ।**
**స్వాహాకార వషట్కారౌ గోషు నిత్యం ప్రతిష్ఠితౌ।**
**గావో యజ్ఞస్య నేత్ర్యోవై తథా యజ్ఞస్యతా ముఖమ్ ॥**

**అమృతం హ్య వ్యయం దివ్యం క్షరంతిచ వహంతిచ ।**
**అమృతాయ తనం చైతాః సర్వలోక మన స్కృతాః ।**
**గావః స్వర్గస్య సోపానం గావః స్వర్గేపి పూజితాః**
**గావః కామ దుహో దేవ్యో నాన్యత్ కించిత్ పరం స్మృతం ॥**

మహర్షి చవనుడు నహుష మహారాజుతో అంటాడు. “ఓ మర్యాద నెరిగిన మహారాజా ! నేను ఈ ప్రపంచంలో గోవులతో సరితూగ గల ధనాన్ని ఏది చూడలేదు. ఓవీరాగ్రేసరా! గోవులను పేర్లతో పిలవడం, వాటిని దర్శించడం అన్న వాటిని శాస్త్రాలలో ఎంతో ప్రశంసించారు. ఈ పనులు పాపాలను దూరం చేసేవి మరియు కళ్యాణకారకాలు కూడా. గోవులు లక్ష్మీ దేవికి మూలాలు. వాటిలో ఇసుమంతైనా పాపంలేదు. మనుష్య మాత్రులకు అన్నాన్ని ప్రసాదించే జీవనాధారాలు అవి. స్వాహదేవి, వషట్కారాలు గోవులలో నెలకొని ఉన్నాయి. యజ్ఞాల యొక్క సంచాలన శక్తియే కాక వాటి ప్రతి రూపమే గోవు. అవి దోషరహితమైన అమృత భాండాలు. పిండితే అమృతం అందిస్తాయి. అమృతం యొక్క ఆధార కేంద్రాలు. వాటి ముందు సకల జగత్తు నతమస్తకమవుతుంది. స్వర్గానికి మెట్లు. స్వర్గంలోను పూజింపబడతాయి. సమస్త కోరికలను తీర్చే దేవతలు. గోవును మించిన దేవత లేదు.

“సప్త సముద్రాలు, సప్త ద్వీపాలతో కూడిన ఈ భూమండలంలోని తీర్థ క్షేత్రాలన్నింటి మహత్తు కలిపినా, గోవు యొక్క కొమ్ము కొసకు తాకే నీటి యొక్క మహత్తులో 16వ భాగం కూడా కాదు.” అని స్మృతుల్లో లిఖించబడి ఉంది. గోవుయొక్క కొమ్మును కుశోదకంతో కడిగి సేకరించే నీటిని శృంగోదకం అంటారు. స్పర్శ చేతనే గోవు సమస్తపాపాలను పోగొడుతుందని స్మృతుల్లో ఉంది. “స్పృష్టశ్చగావః శమయంతి పాపం” శ్రద్ధతో గోవులను సేవించేవారు శ్రీమంతులౌవుతారు.

అనుభవ పూర్వకమైన ఓ గమ్మత్తయిన విషయం మీకు చెబుతాను. పేడను ఎత్తె సాధువులు మహంతులయ్యారు. ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. మహారాజ్ వారు మమ్ములను పేడ ఎత్తేవారంటున్నారని మహంత్ మహాశయులకు కొంచెం కోపం రావచ్చు. కాని నిజానికి ఇది గుర్వించ వలసినమాటే. ఇలా పేడ ఎత్తి మహంతులైన వారి 10-20 ఉదాహరణలు నాకు తెలుసు. మహంతు కావడం పెద్ద విషయం కాకపోయినా గోసేవ యొక్క మహిమకు సంబంధించి ఒక ఉదాహరణ మీ ముందు పెడుతున్నాను.

శ్రీ అయోధ్యమహానగరంలో “ఒడీ చావనీ” అని ఒక ప్రదేశం ఉంది. అక్కడ శ్రీ కౌశల్ కిశోర్ దాస్ జీ అనే సంత్‌మహాశయులు ఉండేవారు. చాలా ప్రతిభా సంపన్నులు వారి కాలంలో రెండున్నర వేల గోవులు, చాలా వ్యవసాయం ఉండేది. ఆ రోజుల్లో గోసేవ, సంత్ మహాత్ముల సేవ అద్భుతంగా జరిగేది. వారి గురువు గారు వారి శిష్యుల్లో ఒకరినీ మహంత్‌గా (పీఠాధిపతిగా) చేయాలనుకున్నారు. అలా నిర్ధారించబడిన ఒక శిష్యుడు ముహూర్తం రోజున ఉదయం నలుగుపిండితో చక్కగా

స్నానం చేసి, తిలకం దిద్దుకుని, ఉడుపులు ధరించి వచ్చే ప్రయత్నంలోనే ఉన్నాడు. అంతలో గురువు గారు సమయం మించి పోతున్నదంటూ "అరె, ఏమిటీ? ఆలస్యమవుతున్నది. ముహూర్తం దాటి పోతున్నది. ఇంకా పూజ కూడా కావాల్సి ఉంది. మహంత్‌కావలసిన అతడు ఎక్కడున్నాడు. ఇంకా రాడే? అందరూ వచ్చేశారు పిలవండి త్వరగా అంటూ చిరచిరలాడసాగారు. ఎవరో అన్నారు "వారు సిద్ధమౌతున్నారు ఇంకా" అనగానే మహంత్ కాకముందే ఇంత తనను తీర్చి దిద్దుకోవడంలో మునిగితే ఇక ఒకసారి పీఠమెక్కితే తనను అలంకరించుకోవడంలో కాలం గడపేస్తాడు. అలాంటి వాడు గోసేవ, దేవతారాధనం, సంత్ మహాత్ముల సేవ ఏం చేస్తాడు ? అని కోపిస్తూ" సరే అతడిని అలాగే అలంకరించుకోనీయండి. ఇక ఎవరు పిలవకండి అంటూ పైకి లేచారు. పచార్లు చేయసాగారు. ఓ ప్రక్క మంగళ వాద్యాలు మ్రోగుతున్నాయి. మహంత్ పీఠారోహణ ఉత్సవానికై భారీ జన సందోహం ఎదురుచూస్తున్నది. అయితే దగ్గరలోనే 10-12 సం॥ల బాలుడు ఇవేవీ పట్టించుకోకుండా గోశాలలో పేడ ఎత్తివేయడంలో నిమగ్నుడై కనిపించాడు. చేతులన్నీ పేడతో నిండి ఉన్నాయి. ఆ అబ్బాయిని చూసి గురూజీ చాలా సంతోషించారు. "పేడ స్వయంగా ఎత్తుతున్నాడు. గోసేవ చేస్తున్నాడు ఇంత కంటే ఏమి కావాలి? మహంత్ అయ్యే యోగ్యత ఇతనికే ఉంది." అనుకుంటూ గురూజీ ఆ బాలుని సమీపించారు. బ్రాహ్మణ బాలుడతడు. వెంటనే అతని చేయిపట్టుకుని "నడు, నడు అంటూనే" ఎక్కడ గురూజీ? అని అతడు ప్రశ్నించాడు. "అరె నిన్ను పీఠంపై కూర్చోబెడతాను రమ్మన్నాడు గురూజీ. కాళ్లు చేతులు శుభ్రంగా కడుక్కొని వస్తానంటే కూడా ఆగకుండా, నీవు కాళ్లు చేతులు కడుక్కుంటే ఆ పవిత్రత పోతుంది. కాళ్లకు, చేతులకు పేడ నిండుగా ఉన్న ఈ సమయంలో నీవు మహంత్ పీఠమెక్కితే నీవు మరింత చక్కగా గోసేవ చేస్తావు" అన్నారు. కనుక ముహూర్తం దాటి పోకముందే బాలుడిని పేడ చేతులతోనే తీసుకువెళ్ళి స్వస్తివాచకం చదివి పీఠంపై కూర్చోబెట్టారు గురూజీ. ఆ బాలుడే తర్వాత కౌశల్ కిశోర్ దాస్ జీగా ప్రఖ్యాతిగాంచారు. అలా పేడ చేతులతో పీఠమెక్కిన సంత్ మహాత్ముల సేవ ఇబ్బడిముబ్బడిగా చేశారు. అంతటా ఆనందం వెల్లివిరిసింది. వారు చాలా ఉదార స్వభావులు, వదాన్యులే కాక పరోపకార పరాయణులు. గోసేవ ప్రభావంతో వారి సమృద్ధి, సంపద పెరగ సాగింది. కనుక గోవు తన సేవ చేసేవారి దారిద్ర్యాన్ని హరిస్తుంది. కాబట్టి గొప్పవాళ్ళు, ధనవంతులు కావాలనుకుంటే నిజమైన అర్థంతో హృదయ పూర్వకంగా గోవు పేడను మీరూ ఎత్తాలి మరి!

(సశేషం)

# వైదిక సాహిత్యములో దాగియున్న వైజ్ఞానిక విశేషాలు

**- కె.బి.సోమయాజులు**

ఒక సారి ఇంద్రాది దేవతలు త్రిపురాసురాది అసురులతో యుద్ధము చేయవలసి వచ్చింది. దేవతలు చివరికి అసురులను ఓడించి తాము గెలుపొందారు. విజేతలయి తిరిగి స్వర్గానికి జేరుకున్నారు. అసురులతో తీవ్ర యుద్ధ మొనరించిన కారణంగా ఎంతో అలసిపోయారు. ఆకలితో అలమటిస్తున్నారు. స్వర్గంలో పాడిపంటలుగాని, ఆహార పదార్థాలుకానీ లభించవు. భూలోక వాసులు, యజ్ఞ యాగాదులు చేసి సమర్పించిన ఆహుతులే వారికి ఆహారము. యజ్ఞ యాగాదులు జరుగకుంటే దేవతలకు ఆకలి దప్పులతో అలమటించుట తప్పదు. యజ్ఞయాగాదులలో సమర్పింపబడు ఆహుతులను అగ్నిదేవుడు స్వయముగా తీసుకువెళ్ళి దేవతలకు అందించటం జరుగుతుంది. అవే దేవతల ఆకలి తీర్చే ఆహారము.

ఇంద్రుడు దేవతల పరిస్థితి చూచి వెంటనే ఆయాశ్యుడన్న మహర్షిని పిలిపించి ఆయనను భూలోకమునకు వెళ్ళి భూలోకవాసుల చేత యజ్ఞయాగాదులు చేయించమని, తద్వారా స్వర్గవాసులఆకలి తీరునట్లు చూడమని ఆదేశించుట జరిగింది. ఆ మమర్షితోబాటు అగ్నిదేవుడిని కూడా వెళ్లి ఆహుతుల రూపంలో సమర్పింపబడిన ఆహారమును దేవతలకు అందించమని కూడా ఆజ్ఞాపించుట జరిగింది.

ఆయాస్య మహర్షి, అగ్నిదేవుడు ఇద్దరును ప్రప్రథమముగా భరతఖండమునకు జేరి అక్కడ నివసించువారి చేత యజ్ఞయాగాదులను నిర్వహింప జేయుట ఆరంభించారు. అందుకే దానికి యజ్ఞభూమియన్న పేరుకూడా వచ్చినది.

ప్రతి యజ్ఞమునకు మొట్టమొదట హోమకుండమును నిర్మించుట జరగాలి. ఆ హోమకుండ నిర్మాణానికి తగిన చోటును ఎంచుకోవాలి. అట్టి చోటును చూపించమని సూర్యభగవానుని మంత్ర పూర్వకముగా ప్రార్థించుట జరుగుతుంది. “ఆక్రమ్యవాజిన్....” అనునది ఆ మంత్రము. “ఓ సూర్యదేవా! నీ గుఱ్ఱములను అనగా కిరణములు భూమి వరకు పంపి వాటి ద్వారా హోమకుండ నిర్మాణమునకు తగిన స్థలమును అవి చూపించునట్లు చేయుము” అని ఆ మంత్రము యొక్క అర్థము.

ఈనాడు 'జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా' వారు భూమిలో దాగియున్న వివిధ లోహములను కనుగొని, వాటిని బైటకుతీయు ప్రయత్నమును ఆరంభించు విధానమునకును, పైన తెలిపిన హోమకుండ నిర్మాణమునకు పూనుకొనుటకు ముందు జరుగుపనికిని ఏ విధమైన భేదము లేదనన్నది గ్రహించాలి. ఈ నాడు భూమిలోనున్న లోహములను గుర్తించుటకు ఒక ఎలాక్ట్రానిక్ యంత్రమును విమానములో పైకి తీసుకువెళ్లి ఆ యంత్రము ద్వారా భూమి మీదకు కిరణములను ప్రసరింపజేయుట జరుగును. ఆ కిరణములు భూమికి తాకి మరల తిరిగి ఆ యంత్రము వద్దకు వచ్చి దానిని స్పృశించి ఆ భూమిలోనున్నదే లోహమో తెలియునట్లుజేయును. అప్పుడా చోటును త్రవ్వి దానిలోని లోహమును బయటకు తీయడము ఆరభింపబడును.

దీనిని బట్టి వేదమంత్రములో పేర్కొనబడిన విధానము, నేడు జరుగుచున్న భూగర్భ శాస్త్రజ్ఞుల పరిశోధన విధానము ఒక్కటేయని గ్రహింతము.

సంస్కృత భాషలోని ప్రతిపదమునకు ఒక మూలముంటుంది. దానికే "ధాతువు" అనిపేరు. ఆధాతువుకు అనేకార్థములుంటాయి. సందర్భాన్ని బట్టి దాని అర్థమును గ్రహించాలి. ఉదాహరణకు సంస్కృతములో "శరీరమాద్యంఖలు ధర్మసాధనమ్" అని యొక వాక్యమున్నది. ధర్మసాధనాలన్నింటిలోకి శరీరము మొదటిసాధనమని దాని అర్థము. ఈ విషయాన్ని 'ఆద్యమ్' అను పదము ద్వారా తెలుపబడినది. ఈ ఆద్య శబ్దానికి – అదఖాదనే అని మరియొక అర్థముకూడా కలదు. ఈ శరీరమే ధర్మసాధనాలన్నింటినీ తినివేయునది. అని కూడా మరియొక అర్థము కూడ కలదు. ఏకాదశినాడు అందరూ ఉపవాసముండాలన్న నియమముందికానీ ఆ రోజుననే ఆకలి అధికముగానుంటుంది. దీనిని బట్టి ధర్మసాధనములకెల్ల ఆద్యమైన శరీరమే వాటినన్నింటినీ తినివేయునన్న అర్థముకూడా 'అద'ధాతువు వలన ఏర్పడుతుంది.

సంస్కృత భాషలో రాక్షసులు, యక్షులు, గంధర్వులు, కిన్నరులు వంటి కొన్ని మాటలున్నవి. యాస్కాచార్యులు రచించిన నిరుక్తము ప్రకారము రాక్షసులంటే రోగ కారకక్రిములని, గాంధర్వులనగా గాలిలో శబ్దము చేస్తూ ఎగిరే క్రిములని తెలుపబడినది.

రామాయణములో కూడా మనము అనేక వైజ్ఞానిక విశేషములను గ్రహించవచ్చును. ప్రప్రథమముగా పుష్పక విమానమును గురించి రామాయణములో వివరింపబడిన విషయము గొప్ప వైజ్ఞానిక విషయము. నేటి జంబో జెట్

విమానములకన్న ఈ పుష్పక విమానమెంతో గొప్పది. ఈ పుష్పక విమానములో ఎంతోమందియైనా పయనించవచ్చును. ఎంత మంది కూర్చున్నా ఒక కుర్చీఖాళీగానే యుండునట. శ్రీ రామునికి విశ్వామిత్ర మహర్షి అనేక అస్త్ర, శస్త్రాలను ప్రసాదించారు. వాటిలో దర్పణము, శోషణ, సంతాపన, విలాపనాది అనేక అస్త్రములు కలవు. శ్రీరాముడు మారీచ, సుబాహులతో యుద్ధము చేయవలసివచ్చినది. ఆ యుద్ధములో వాళ్లను చంపకూడదు, దూరముగా తరిమివేయబడాలి. అందుకు శ్రీరాముడు ఒక అస్త్రాన్ని వాళ్లమీద ప్రయోగించుట జరిగింది. దాని ప్రభావముతో వాళ్ల గడ్డకట్టుకుపోయారు గానీ మరణించలేదు. ఈనాడు కూడా ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు, మంత్రులకు వ్యతిరేకముగా ప్రజాసమూహము ధర్నాలు ఇత్యాదులు చేయుచున్నప్పుడు వాళ్లను చెదరగొట్టడానికి టియర్‌గ్యాస్ షెల్సును వాడుటజరుగుతోంది కదా! ఈ పద్ధతినాడు శ్రీరాముడు వాడిన పద్ధతి యనడములో సందేహము లేదు.

రామాయణములో మరియొక ఆశ్చర్యకర విషయము లంకకు వారధిని నిర్మించడము. దానిని నిర్మించిన వారు నీలుడు, నలుడు అన్నవారు. వాళ్లిద్దరు నేటి సివిల్ ఇంజనీరుల వంటివారు. దాని నిర్మాణ సందర్భములో వాళ్లు అనేక అడ్డంకులను ఎదుర్కొనవలసి వచ్చింది. వాళ్లు తమ నిర్మాణ కుశలతనుపయోగించి వాటినెదుర్కొని వారధిని నిర్మించారు.

రామాయణములో మరియొక ప్రసిద్ధగాధ శూర్పనఖగాధ. ఆమె రావణుని రాజ్యములో ఒక సి.ఐ.డి. అధికారిణి. శ్రీరాముని ఆదేశముతో లక్ష్మణుడు ఆమె ముక్కు, చెవులు ఖండించుట జరిగింది. వాస్తవానికది యొక ఆలంకారిక వర్ణన మాత్రమే. నిజానికి లక్ష్మణుడు ఆమె ధరించిన ఇయర్‌ఫోనులను, ముక్కు మీద పెట్టుకున్న మాస్క్‌ను తీసివేయుట జరిగింది గాని ముక్కు, చెవులను ఖండించలేదు.

మనవైదిక సాహిత్యము సంస్కృత భాషలో కలదు. సంస్కృతభాష ప్రపంచ భాషలన్నింటికిని మూలము అనుటలో సందేము లేదు. ఉదాహరణకు పితా శబ్దము ఫాదర్‌గాను, భ్రాత, బ్రదర్‌గాను, మాత మదర్‌గాను, సోదరి సిస్టర్ గాను రూపొందినవి. అంతేగాక వాటిక వాటికన్‌గాను, పాపహా పోప్‌గాను రూపొందినవనడములో సందేహములేదు.

పైన తెలిపిన పద్ధతిలో లోతుగా పరిశీలిస్తే వైదిక సాహిత్యములో వైజ్ఞానిక

విశేషములనెన్నింటినో మనము తెలుసుకొనుటకు వీలున్నది. అవి నేడు అమలు పరుపబడుతున్న విజ్ఞానముకన్న చాలా ముందుకు సాగినదన్న విషయాన్ని కూడా గ్రహించగలుగుతాము. అందుకు పైన తెలిపిన ప్రకారము వాటిని వ్యాఖ్యా నించవలసిన ఆవశ్యకత ఎంతైనకలదు. అందుకై ఆధునిక విజ్ఞాన శాస్త్రవేత్తలు, వైదిక సాహిత్య ప్రవీణులు ఒక వేదిక మీద అశీనులై చర్చించి నిర్ణయించవలెనని ప్రార్థిస్తూ ముగిస్తున్నాము.

## జనహితమ్

పల్లవి: జనహితమే మనహితమని అడుగుముందుకేసింది
జనజాగృత లక్ష్యంగా చేయి చేయి కలిపింది. ॥జనహితమే॥

చరణం 1: అందరూ చదవాలని – అందరూ ఎదగాలని
అక్షరాలు నేర్పిస్తూ – అజ్ఞానం తొలిగిస్తూ
బడిఈడు పిల్లలను – బడిలోన చేర్పిస్తూ
కదంతొక్కి కదిలాయి 'జనహిత' బడులన్నీ! ॥జనహితమే॥

చరణం 2: సామాజిక సమరసతను సాధించే లక్ష్యంతో
అంటరానితనమొద్దని అందరూ ఒక్కటని
చైతన్యం కలిగిస్తూ జనచేతనమై కదిలింది
మానవ సేవే మాధవ సేవని మనముందుకు వచ్చింది ॥జనహితమే॥

చరణం 3: వివేకుని ఆశయాలు యువతలో రగుల్కొల్పి
నరనరాన దేశభక్తి ప్రతి హృదిలో పాదుకొల్పి
మారుమూల ప్రజలతోన మమేకమై నిలిచింది
మద్యపాన నిషేధంపై సమరశంఖ మూదింది. ॥జనహితమే॥

చరణం 4: రైతుల సంక్షేమమే దేశానికి క్షేమమని
సేంద్రియ ఎరువులపై అవగాహన పెంచింది
ప్రకృతిని కాపాడుతు ఆధ్యాత్మికత పెంచుతూ
భారతీయ సంస్కృతిని కాపాడగ కదిలింది ॥జనహితమే॥

–గుముడాల చక్రవర్తిగౌడ్

బాల విజ్ఞానం

# బాల హైందవం

– నిర్వహణ – విజయలక్ష్మీ దేశాయ్

**చెప్పండి చూద్దాం !**

1. లక్ష్మణుని తల్లి పేరు ?
2. శ్రీరాముని గురువు ఎవరు ?
3. భారతంలో శకుని ఎవరు ?
4. పాండురాజు భార్యల పేర్లు ఏవి ?
5. దశావతారాల్లో మొదటిది ఏది ?
6. లక్ష్మీదేవి వాహనమేమిటి ?
7. ఒక్క నది కూడలేని దేశమేది ?
8. మన మొదటి రాష్ట్రపతి ఎవరు ?
9. 'దేశ భాషలందు తెలుగులెస్స' అన్నది ఎవరు ?
10. శివరాత్రి ఏ తెలుగు నెలలో వస్తుంది.

వీటికి సమాధానాలు మీకు తెలుసా! ఐతే ఇంకా ఎందుకాలస్యం ? వెంటనే పోస్టు కార్డుపై వ్రాసి పంపండి – 20వ తేదిలోగా చేరాలి మరి.

**అ. చెప్పండి చూద్దాం – (2) కి సమాధానాలు :**

1. సత్యలోకం 2. నందకము 3. రామాయణము 4. బుక్షుడు (లేక) రత్నాకరుడు 5. జయము 6. ధర్మశబ్దం 7. రవీంద్రనాధ ఠాకూర్ 8. గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి 9. చైత్రము 10. జ్యేష్ఠము.

**ఆ. సరైన సమాధానాలు వ్రాసిన వారికి అభినందనలు :**

వారి పేర్లు : 1. కె.శ్రీరామ్ హైదరాబాద్ 2. ఎ.దివ్య కర్నూలు 3. కె.స్నేహ అనంతపురం 4. ఎస్.అనంతకృష్ణ హైదరాబాద్ 5. రవికిశోర్ ఆదోని.

**తెలుసుకుందాం–మంచిమాట :**

మమ్మీ అంటే అర్థం శవమని తెలుసుకో !
అమ్మా అను పిలుపుతో ఆత్మీయత పెంచుకో !!

# ఉగాది పర్వదినం "పరమ పూజనీయ డాక్టర్జీ జయంతి"

**- ఆర్. మల్లికార్జున రావు**



రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ప్రారంభించిన పరమపూజనీయ డాక్టర్‌జీ ఉగాది పర్వదినాన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఆ రోజుల్లో నాగపూర్‌లో స్థిరపడిన సనాతనులలో డాక్టర్‌జీ కుటుంబము ఒకటి. వారి పూర్వులు హైద్రాబాద్ సంస్థానంలోని కందకుర్తి నివాసులు. కాలక్రమంలో ఆ కుటుంబము నాగపూర్‌లో స్థిరపడింది.

డాక్టర్ హెడ్గేవార్ చిన్నతనం నుండి సహజమైన దేశభక్తి భావనతో జీవించారు. ఏదో నిరాశవల్ల, లేక దేనికో ప్రతిక్రియగానో దేశభక్తిని ప్రదర్శించలేదు. "మాతృదేశము పట్ల ప్రేమ మానవుని సహజమనస్థితి, దేశభక్తి అనేది స్వతస్సిద్ధమైన లక్షణం, అంతేకానిఏదో విదేశీ సమాజాల దుశ్చర్యలకు ప్రతిక్రియాత్మకమైనది కాదు". ఇది దేశభక్తి గురించి డాక్టర్జీ కల్పన. అందుకే పూజనీయ డాక్టర్‌జీ ఆలోచనలలో స్పష్టత ఉండేది. హిందూత్వము భారత జాతీయత. ఇదిహిందూ రాష్ట్రమని డాక్టర్జీ స్పష్టంగా ప్రకటించారు. బ్రిటిష్ వారిని తరిమి వేసేందుకు తాత్కాలిక అవసర సాధానాలుగా స్వీకరించబడిన సహాయనిరాకరణము, ఖిలాఫత్ ఉద్యమం ప్రభావము కాలక్రమంలో స్వతంత్ర పోరాటంలో అనేక అపశృతులకు కారణమయ్యింది. మన జాతీయత విషయంలో స్పష్టమైన అస్పష్టమైన భావాన్ని నిర్మాణం చేసింది.

సహాయనిరాకరణ అనేది వ్యతిరేకాత్మకం అనే విషయాన్ని ఎక్కువగా వివరించనక్కరలేదు. కాబట్టి బ్రిటీష్ అనే ప్రతి దానిని వ్యతిరేకించటం మాత్రమే జరిగింది. కాని సహజసిద్ధమైన మన జాతీయ ప్రవర్తన గురించి స్పష్టంగా నాయకులు మనకు వివరించలేదు. అట్లాగే ఖిలాఫత్ ఉద్యమం ఈ దేశంలోని ముస్లింలకు సంబంధించిన విషయం కాదు. టర్కీ దేశానికి సంబంధించిన సమస్య. దేశాంతర

విధేయతలకు సంబంధించిన అంశమది. ఆ ఉద్యమం సమయంలో ప్రముఖ ముస్లింలు ఇస్లాం రాజ్యమని వారు భావిస్తున్న అఫ్ఘనిస్తాన్‌లోకి వెళ్ళి జీవించాలని కూడా ఆలోచించారు. ఇస్లాం కోసము ఖిలాఫత్ ఉద్యమం ఈ దేశంలో ప్రారంభించారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఆ ఉద్యమాన్ని సమర్ధించింది. ఆ సమర్ధన తాత్కాలికమైనది. బ్రిటీష్ వాళ్ళు ఖిలాఫత్ విషయంలో విశ్వాసఘాతుకంగా ప్రవర్ధించినందువల్ల 1857 సం॥రం తరువాత మొదటిసారిగా బ్రిటీష్‌వారంటే కోపం తెచ్చుకున్న ముస్లిములను కలుపుకుపోవటం బ్రిటీష్‌వారిని తరిమివేయటానికి ఉపయోగిస్తుందని కాంగ్రెస్ భావించింది. ఖిలాఫత్ ఉద్యమ నాయకులు కమల్ అటా టర్కీ ఉద్యమాన్ని స్వయంగా ముగించటంతో బ్రీటీష్‌వారికి, ముస్లింలకు వ్యతిరేకంగా ఏమీ మిగలలేదు.

ఈ మారిన పరిస్థితులను కాంగ్రెసు గుర్తించి ముస్లింలను కూడా జాతీయజీవన స్రవంతిలోకి తెచ్చి, సహజసిద్ధమైన జాతీయ భావాన్ని పునరుద్ధరించి దానిని పటిష్టము చేసేందుకు ప్రయత్నించవలసి ఉండగా, ఖిలాఫత్ ఉద్యమంలో ముస్లింలతో ఏర్పడిన తాత్కాలికమైన మైత్రికి ఏదో వాస్తవికతను కల్పించి దానిని కొనసాగించడానికి ప్రయత్నం ప్రారంభించింది. దాని ఫలితంగా తరతరాలుగా వస్తున్న ఈ జాతీయ జీవనస్రవంతి నుండి విడివడి ఏదో ఒకక్రొత్తదానిని సృష్టించాలని ప్రయత్నం చేసింది. దాని ఫలితంగానే మనం ఇప్పుడిప్పుడే ఒక క్రొత్త జాతిగా రూపొందుతున్నామనే భ్రమలో పడింది. ఈ పరిస్థితులలో పూజనీయ డాక్టర్‌జీ ఇది హిందూ రాష్ట్రము అని నిర్ధ్వంద్వంగా ప్రకటించారు. ఇది చిరపురాతన మైనదిగా ప్రకటించారు. అప్పటినుండి ఈ దేశంలో ఒక మానసిక సంఘర్షణ జరుగుతూనే ఉన్నది.

మిశ్రమ జాతీయవాదులు ప్రజలను ఉత్తేజం చేయటానికి క్రొత్త విషయాలను సృష్టించలేక పోయారు. కాని ప్రజల మనోభావాలను సంకుచితం చేయటంలో కృతకృత్యులయ్యారు. మాతృమూర్తి వైశిష్ట్యాలకు సంబంధించిన మనో చిత్రాన్ని నిరాకరించి దాని నుండి దూరం చేయాలని ప్రయత్నించారు. దాని ఫలితమే జాతీయ సంస్కృతి, నాగరికతలను నాశనం చేసే శక్తులు దేశంలో పనిచేయగలుగుతున్నాయి. ఈ పరిస్థితులలో మార్పు తెచ్చి ఈ దేశ సంస్కృతులను కాపాడటానికి వాటిని వికసింపచేయడానికి పూజనీయ డాక్టర్‌జీ రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ప్రారంభించారు. ఈ రోజున దేశంలో ఈ దేశ సంస్కృతులను కాపాడుకోవాలి.

దానిని ఇంకా వికసింపచేసుకోవాలి అనే పనికూడా శక్తివంతంగా నడుస్తున్నది. ఈ దేశ సంస్కృతులను నాశనం చేయాలని కట్టుకున్న వారిని సమర్థించలా లే క ఈ దేశ సంస్కృతులను కాపాడుకోవాలా ? దానిని వికసింపచేసుకోవాలి అనే ఆలోచనలతో పని చేసే శక్తులను సమర్థించాలా ? అనేది ఈ రోజున ఈ దేశం ముందున్న సవాలు.

సెక్యులరిజం, మైనార్టీయిజం, ఓట్‌బ్యాంకులు ఇట్లా చెప్పుకొంటూ పోతే అనేక ఎత్తుగడల పర్యవసానాలు దేశంలో దేశానికి నష్టం కలిగించే శక్తులుబలపడుతూ ఉండటం, లేకపోతే ఈ రోజున కాశ్మీర్ సమస్య ఇట్లా రావణకాష్టంగా ఉండగలదా? ఈ దేశం భక్తి శ్రద్ధలతో పూజించే గోమాతలను రక్షించుకొనేందుకు రొడ్లు ఎక్కి ఉద్యమాలు నిర్మించవలసిన పరిస్థితులు ఉండేవా ? ఈ రోజున దేశంపై దాడి చేస్తున్న ఉగ్రవాదులకు సహకరిస్తున్న వారిని చూస్తూ ఏమీ చేయలేని అసహాయస్థితిలో నిస్తేజంగా నిలబడటం జరగటం లేదా ? ఇట్లా చెప్పుకోంటూ పోతే అనేకం. ఈ దేశహితం అనే గీటురాయిమీద గీసి దానికి అనుగుణంగా మనం పని చేయాలని, జీవించాలనే అలోచనలు ఈ దేశంలో కలిగించవలసిన అవసరంలేదా ? ఈ ప్రశ్నలకు సరియైన సమాధానం రాష్ట్రీయస్వయం సేవక సంఘం చేస్తున్న పని. ఈ పనిని ముందుకు తీసుకొని వెళ్ళటం మనందరి తక్షణ కర్తవ్యం.

ఇదే పూజనీయ డాక్టర్‌జీ జీవితం. మనకు అందించే సందేశం.



సాహితీసమితి ద్వారా తేది 12.2.2012న శంకరపల్లిలో శ్రీ వెంకటరావు పంతులు ధార్మిక సాహితీ పురస్కారం అందు కుంటున్న డా॥ భేరి సునీతా రాం మోహన్ రెడ్డి. చిత్రంలో శ్రీ పి. నాగభూషణం, శ్రీ వడ్లూరి ఆంజనేయరాజు, ఇతర సాహితీ ప్రముఖులు.

# పచ్చబొట్టు సంప్రదాయం

**- డా॥ మనాప్రగడ జయశ్రీ**

వైవిధ్యాలకు నిలయమైన భారతదేశంలో పచ్చబొట్టు సంప్రదాయమొకటి. ఇది అలంకరణతో పాటు ఆరోగ్యసూత్రాలతో కూడి ఉంది. సాధారణంగా మోచేయి తర్వాత తమ కిష్టమైన వారి పేరును పొడిపించుకొనడం ఆనవాయితీ. ఒక్కొక్కసారి ముఖం మీద కూడా కన్పిస్తుంది. ఇది శతాబ్దాలుగా మన దేశంలో కన్పిస్తోంది. చర్మపు పై పొరను దాటి లోపలికి వెళ్ళిపోతుంది. పచ్చబొట్టు పొడిపించుకున్నంతసేపు నిజానికి విపరీతమైన నొప్పి ఉంటుంది. కాని ఎవరిపేరు తమ చర్మం మీద పొడిపించుకుంటున్నారో ఆ వ్యక్తి పట్ల తమకు గల ప్రేమ కారణంగా ఆ నొప్పిని భరిస్తారు వీరు. తొలినాళ్ళలో కేవలం పేర్లతో మొదలైన ఈ పచ్చబొట్టు క్రమంగా చిన్న చిన్న చిత్రాలకు కూడా పాకింది. అయితే ఇది కేవలం మన దేశానికి పరిమితమై పోయిన కళ లేదా సంప్రదాయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఇది కన్పిస్తుంది.

పచ్చబొట్టును ఇంగ్లీష్‌లో 'Totoo' అన్ని వ్యవహరిస్తారు. జపానులో 'Horimono' అంటారు. వీరు ముఖ్యంగా ముఖం మీదనే ఈ పచ్చబొట్టును ఇష్టపడతారు. 'Briton' అన్నపదానికి నమునాలలో కూడిన వ్యక్తులు లేదా నమునాలు ధరించిన వ్యక్తులు అనినైఘంటికార్థం. ప్రస్తుతకాలంలో ప్రపంచంలోనే పచ్చబొట్లు పొడిపించుకునే వారిలో బ్రిటీషర్లు అగ్రస్థానంలో ఉన్నారు. ఉత్తరప్రాంతపు బ్రిటన్ స్థానిక ప్రజలను 'Picts' అని వ్యవహరిస్తారు. రంగులు అలుముకున్న వ్యక్తులు అన్న అర్థం అతిపెద్ద ప్రాంతం ఇది కాబట్టే మొత్తం దేశానికే 'Britain' అని పేరు స్థిరపడి పోయింది.

పచ్చబొట్లను ఇష్టంగా, శాశ్వతంగా వేయించుకున్నట్లే, అయిష్టంగా బలవంతంగా శాశ్వతంగా వేయించుకున్న వారు కూడా ఉన్నారు. యురోపుదేశాలలోని బానిస వ్యవస్థలో ఈ సంప్రదాయం ఉండేది. యుద్ధఖైదీలకు, బానిసలకు యజమానులు తమదైన ముద్ర వారి వంటి మీద వేసేవారు, ఎక్కడకు పారిపోవటానికి వీలు లేకుండా.

ఆటవికులలో మొదలై నాగరిక సమాజంలో తనదైన ముద్రబలంగా వేసుకున్న ఈ పచ్చబొట్టు ఇప్పుడు వ్యక్తుల పేర్లస్థానే రకరకాల డిజైన్లతో సాక్షాత్కరిస్తుంది. అయితే వేలం వెర్రిగా వేయించుకునే వారు కొందరు శరీరంలో ఎక్కడెక్కడో

వేయించుకుంటున్నారు. ఇదొక పిచ్చి అనవచ్చును. ముఖ్యంగాయుక్త వయస్సులో ఉన్న వారి దగ్గరనుంచి మధ్య వయస్కుల వరకు ఈ పచ్చబొట్ల పిచ్చి ఉందంటే పచ్చబొట్ల ప్రభావం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చును. పైగా ఈ పచ్చబొట్టు నాగరికతకు చిహ్నం అని మురిసి పోతున్నారు.

చైనా బౌద్ధులు 'Sakyant' అని పిలుస్తారు. Sak అంటే తట్టటం లేదా గుచ్చటం. Yant అంటే గుర్తు అని అర్థం. ఇది ఒక యంత్రపు నమునా. వాస్తవానికి ఇదొక మంత్రానికి సంకేతం. కొన్ని ఫలితాలని ఆశించి దీనిని బౌద్ధ సన్యాసులు తమ శరీరం మీద వేయించుకుంటారు.

ప్రతి సంప్రదాయంలో మంచి చెడు రెండు ఉంటాయి. కాలాన్ని అనుసరించి మంచిని ముందుకు తీసుకుపోతూ, చెడును వదిలేయటం సమాజానికి శ్రేయస్కరం. అట్లాకాకుండా చెడును మరింతగా ప్రోగు చేసుకుంటూ గమ్యం, అర్థం లేకుండా ముందుకు సాగితే సమాజం తీరుతెన్నులు మారిపోతాయి. కాబట్టి అన్ని ప్రాంతాల వారు ఈ విషయమై తగు జాగ్రతలు తీసుకోవటం అన్ని విధాల మంచిది.

## 300 మంది ఆదివాస క్రైస్తవులు హిందూధర్మం స్వీకరించారు

సుమారు 300 మంది ఆదివాస క్రైస్తవులు హిందూ ధర్మాన్ని స్వీకరించిన సంఘటన ఒరిస్సాలోని సిందుర్గ్ జిల్లాలో 2009 అక్టోబర్ 1న జరిగింది. అంతకు ముందు సెప్టెంబరులో 76 మంది ఆదివాస క్రైస్తవులు మయూర్ బంజ్ జిల్లాలోని సరత్ గ్రామంలో హిందూ ధర్మాన్ని స్వీకరించారు.



తేది 14.2.2012న భాగ్యనగరం అలకాపురి పార్కులో వాలెంటైన్స్ డేకు వ్యతిరేకంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ సంజీవరావు. వేదికపై డా॥ ప్రభాకర్, శ్రీ సురేందర్ రెడ్డి. శ్రీమతి వరలక్ష్మి

# "వార్తాహైందవం"

## హిందూ సంస్కృతి - దేవాలయాల పాత్రపై అవగాహన సదస్సు

**వనస్థలిపురం :-** భాగ్యనగరం వనస్థలిపురంలోని శ్రీలక్ష్మీ గణపతి దేవాలయ సముదాయ ప్రాంగణంలో తేది 24-02-2012న హిందూ సంస్కృతి, దేవాలయాల పాత్రపై అవగాహన సదస్సు జరిగింది. డా॥ ప్రవీణ్‌భాయితొగడియా - దేవాలయంలో మొక్కలు నాటి, మందిరంలో పూజలు నిర్వహించారు. తరువాత జరిగిన సభావేదికపై ఆలయ సమితి అధ్యక్షులు, శ్రీ అశోక్ కుమార్ గౌడ్, కార్యదర్శి డా॥ వి. ప్రభాకర్, కౌన్సిలర్ జిట్టా శ్రీ రాజశేఖర్ రెడ్డి, శ్రీ లక్ష్మణ రావు. శ్రీ యం.రామరాజు, శ్రీ జి.దుర్గయ్య, శ్రీ వి.సురేందర్‌రెడ్డి ఆఫీసులైనారు. డా॥ తొగడియా శాంతినికేతన్ పాఠశాల వికలాంగ విద్యార్థులకు దుప్పట్లు ప్రదానం చేశారు. వివిధ సంఘాలవారు శ్రీ తొగడియాను సన్మానించారు. శ్రీ అశోక్ కుమార్ గౌడ్ శ్రీ లక్ష్మీగణపతి దేవాలయాల సముదాయ నిర్మాణ చరిత్రను, కాబోవు నిర్మాణాల గురించి వివరించారు. శ్రీ టి. యాదగిరిరావు విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యాధ్యక్షులు డా॥ ప్రవీణ్‌తొగడియాను సభకు పరిచయం చేశారు.

## ప్రాంత గోరక్షా సమావేశం

తేది: 22-02-2012న భాగ్యనగరం కోఠి విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ప్రాంత గోరక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2012 మార్చి, ఏప్రిల్ మాసాలలో గో-హిత చింతక్ (25 రూ॥) ప్రాంతంలో 5000 హితచింతకులను చేర్పించాలని నిర్ణయించడం జరిగింది. గ్రామగ్రామాన విద్యార్థులకు గో-విజ్ఞాన పరిక్షలు నిర్వహించి, గెలుపొందిన వారికి ప్రాంత స్థాయిలో కూడ పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించబడుతాయి. కనీసం మూడుజిల్లాలలో మే- నెల వరకు పంచగవ్యచికిత్సా శిబిరాలు జరుపాలి. ఈ కార్యక్రమానికి ప్రాంత గోరక్ష అధ్యక్షులు శ్రీ ఆర్.ఎస్.సావరేకర్, ప్రాంత కార్యదర్శి శ్రీ జి. దుర్గయ్య, ప్రాంత గోరక్ష ప్రముఖ్ శ్రీ టి. యాదగిరిరావు పాల్గొని మార్గదర్శనం చేశారు.

## ధర్మ ప్రసార సమితి - కార్యక్రమాలు

### పోతునూరులో - పునరాగమనం

ఇందూరు జిల్లా సిరికొండ మండలం పోతునూరు గ్రామం శ్రీ దత్తాశ్రమంలో తేది 7-2-2012న పునరాగమన కార్యక్రమం సందర్భంగా పూజ్య శ్రీ శివానంద స్వామిజీ యజ్ఞం నిర్వహించారు. రేకుల పల్లి, గోన్ గోపుల గ్రామాలకు చెందిన. 31 మంది (యస్.సి.లు 27+ బి.సి.లు4) తిరిగి హిందూ ధర్మాన్ని స్వీకరించారు. పూజ్య శ్రీ శివానంద స్వామిజీ హిందూధర్మ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దల సాయన్న, శ్రీ అనుపాల ముత్తయ్యతో పాటు 120 మంది పాల్గొన్నారు. ఈ ధర్మప్రసార కార్యక్రమంలో ప్రాంత అధ్యక్షులు శ్రీ ఎల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీ బుచ్చయ్య, నగర అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్, శ్రీ యన్. రమేశ్ పాల్గొన్నారు.

### బిజ్వారంలో - హిందూధర్మ సమ్మేళనం

వనపర్తి జిల్లా - గద్వాల ప్రఖండ - బిజ్వారం గ్రామంలో ధర్మప్రసార సమితి అధ్వర్యంలో తేది 4-2-2012న హిందూ ధర్మసమ్మేళనం జరిగింది. 50 గ్రామాల నుండి 1300 మంది హిందూబంధువులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో పూజ్యశ్రీ జ్ఞానేశ్వరానంద గిరి స్వామి మాట్లాడుతూ. మన, మాన బిందువులు - మాత, గోమాత, భూమాత, ధార్మిక గ్రంధాలు, మఠ - మందిరాలు రక్షించుకోవాలి. మత హింస నివారణ బిల్లు - హిందూజాతిని అంతం చేయడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ బిల్లు రద్దు పరచేవరకు హిందూజాతి సంఘటితమై పోరాడాలి" అన్నారు, "ధర్మప్రసార ప్రముఖ్ శ్రీ ఎల్లయ్య మాట్లాడుతూ "మతం మారిన మన సోదరులను తిరిగి హిందూధర్మంలోకి తీసుకొనిరావడం, మతం మారకుండ హిందూధర్మ విశిష్టతను గురించి తెలపడం, మన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించే పనిని ధర్మప్రసార ఆయాం చేపట్టిందని" అన్నారు. పూజ్యశ్రీ సలివేంద్ర సోమేశ్వర స్వామి ప్రసంగిస్తూ. "క్రైస్తవులు చేస్తున్న కూట్రా-కుతంత్రాలు-మోసపు ప్రార్థనలు ద్వారా రోగాలు పోవని, హిందూధర్మం యొక్క ఆయుర్వేద గ్రంథంలో ఆరోగ్య సూత్రాలు వ్రాయబడి ఉన్నాయని, ఔషధాలు తయారు చేసే విధానం ఉందని, ఆ ఔషధాలను సేవిస్తే ఆరోగ్యం కుదుట పడుతుందని అన్నారు. శ్రీ బి.సూర్య

నారాయణమూర్తి మాట్లాడుతూ "క్రైస్తవ ప్రార్థనల ద్వారా రోగాలు నయమైతే, మదర్ థెరిసాను, పోప్‌ను ఆసుపత్రికి ఎందుకు తరిలించారని" ప్రశ్నించారు. ఈ సమ్మేళనంలో జిల్లా అధ్యక్షులు శ్రీ ఫణిమోహన్ రావు, గద్వాల ప్రఖండ అధ్యక్షులు శ్రీ నరసింహమూర్తి, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీ వై. సత్యారెడ్డి, శ్రీ ఎ. విశ్వేశ్వరరావు, శ్రీ ఎ.నంజుండప్ప ప్రసంగించారు. గద్వాల ప్రఖండ ప్రముఖ్ శ్రీ ఆర్. జగదీశ్వర రెడ్డి ప్రఖండలో నిర్వహించిన యజ్ఞాలు, ధార్మిక సదస్సులు, గోపూజలు, ఊరేగింపులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్. రవీందర్‌రెడ్డి, శ్రీ వి. మల్లికార్జున ఆచారి మరియు శివస్వాములు పరిషత్ సమితుల సభ్యులు, గ్రామ పెద్దలు, బజరంగదళ సభ్యులు పాల్గొన్నారు.

## గద్వాల ప్రఖండలో - పూజ్యస్వామీజీల పర్యటన

తేది. 5-2-2012న మల్దకల్, గద్వాల్, ధరూర్ మండలాల్లో ఎంపిక చేసిన 6 గ్రామల్లో పూజ్యస్వామీజీలు పర్యటించారు. ఆయా గ్రామాలలో మత హింస నివారణ బిల్లు, మత మార్పిడి వల్ల ప్రమాదాలు మరియు హిందూ ధర్మ విశిష్టిత గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజ్యశ్రీ సలివేంద్ర సోమేశ్వర స్వామి, శ్రీ బి.సూర్యనారాయణ మూర్తి, శ్రీ టి.నరసింహ మూర్తి, శ్రీ ఆర్. జగదీశ్వర రెడ్డి, శ్రీ వి.మల్లికార్జున్ ఆచారి, శ్రీ బి. హరీన్ కుమార్ పాలొన్నారు. మల్దకల్ మండలంలోని ఉలిగే పల్లి, బిజ్వారం; గద్వాల్ మండలంలోని జిల్లెడబండ; ధరూర్ మండలంలోని పార్‌చర్ల, మన్నాపురం, ధరూర్ గ్రామాలు పర్యటించారు.

## పార్‌చర్లలో - విశ్వశాంతి మహాయజ్ఞం

వనపర్తి జిల్లా - ధరూర్ మండలంలోని - పార్‌చర్ల గ్రామంలో తేది 12-2-2012న విశ్వశాంతి మహాయజ్ఞం జరిగింది. ఉదయం ఊరేగింపు, గోపూజ నిర్వహించబడింది. సాయంత్రం జరిగిన సమావేశంలో శ్రీ ఆర్.జగదీశ్వర రెడ్డి విశ్వహిందూపరిషత్ ఆవిర్భావం, సంస్థాగత పటిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వి.తిరుమలరెడ్డి, శ్రీ నర్సింహరావు, శ్రీ పి.విజయకుమార్ రెడ్డి గ్రామపెద్దలు శ్రీ సురేందర్ రెడ్డి, యజ్ఞ నిర్వహణ ఖర్చు భరించారు. ఈ కార్యక్రమంలో 4 గ్రామాలనుండి 1500 మంది పాల్గొన్నారు.

## పూర్వాంధ్ర - ప్రాంత సమావేశం

తిరుపతి రూరల్‌లోని – తిరుచానూర్, "శరణాగతి" ఆశ్రమంలో 2012 జనవరి 21,22 తేదీలలో ప్రాంత సమావేశం జరిగింది. ఉద్ఘాటన కార్యక్రమంలో సాయిదత్త పీఠాధి పతులు పూజ్యశ్రీ సత్యపదానంద ప్రభుజీ, ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతులు పూజ్యశ్రీ పరిపూర్ణానంద స్వామి. వ్యాసాశ్రమం పూజ్య సమత్వానంద స్వామి, ప్రాంత సంఘ చాలక్ శ్రీ సుందర మూర్తి, ప్రాంత ప్రచారక్ డా॥ సుకుమార్, దక్షిణ భారత సంఘటనా కార్యదర్శి మాన్యశ్రీ సుధాంశు మోహన్ పట్నాయక్, ప్రాంత అధ్యక్షులు శ్రీ కాళ్ళెం హరనాధరెడ్డి ప్రాంత కార్యాధక్ష్యులు శ్రీ వబిలి శెట్టి వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో 1. ధర్మరక్షానిధి 2. ధర్మప్రసారం 3. ఒ.బి.సి. రిజర్వేషన్‌లో 4. 5% శాతం ముస్లింలకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తు ఉద్యమం 4. పరిషత్ – స్వర్ణజయంతి సందర్భంగా సాధించవలసిన ప్రగతి. 5. కార్యకర్తల వికాసం–ఇంకా తదితర అంశాల గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, పూర్తి సమయ కార్యకర్తలు ఆపై స్థాయి కార్యకర్తలు 90% సమావేశంలో ఉపస్థితులయ్యారు. సమారోప్ కార్యక్రమంలో అంతర్జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి మాన్యశ్రీ వై.రాఘవులు, శ్రీ లోకేశ్‌జీ అమ్మ భగవాన్ ఆశ్రమము దాసాజీ, శ్రీ శ్రీ ధరాచార్యజీ శరణాగతి సంస్థాపకులు తదితరులు పాల్గొన్నారు. ప్రాంత సహకార్యదర్శి శ్రీ భక్తిసార వందన సమర్పణ చేశారు.

## కుట్టు మిషన్ - ప్రకల్పం ప్రారంభం

విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో తేది 19–2–2012న భాగ్యనగరం అలియాబాద్‌లో కుట్టుమిషన్ – సేవా ప్రకల్పం ప్రారంభించబడింది. అఖిల భారతీయ సహసేవా ప్రముఖ్ శ్రీ మధుకర విష్ణు దీక్షిత్ జ్యోతి ప్రజ్వలన చేసి సేవా ప్రకల్పం ప్రారంభించారు. తరువాత జరిగిన సమావేశంలో, శ్రీ దీక్షిత్ ప్రసంగిస్తూ, ఈ సేవాప్రకల్పం ద్వారా మహిళలకు ఆర్థిక బలం చేకూరుతుంది. బాలికలు, స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ మార్గదర్శకులు డా॥ మాణిక్యాచార్యులు, శ్రీ యన్.రాంరెడ్డి, శ్రీ గణేశ్ లాల్, శ్రీ సి.హెచ్.బాల్‌రెడ్డి శ్రీ వి.లక్ష్మిశేఖర్, శ్రీ రామలింగారెడ్డి పాల్గొన్నారు.

## శివ స్వాముల సేవలో - జ్ఞానేశ్వర వాత్సల్యమందిరం

తేది. 10-02-2012 నుండి 18-02-2012 వరకు నాగర్ కర్నూలు - జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం - (అరక్షిత శిశు మందిరం) నిర్వాహకులు - కాలి నడకన శ్రీశైలం వెళ్ళే 10,000 మంది శివస్వాములకు భోజనంతో పాటు వసతి ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమం పూజ్య శ్రీ జ్ఞానేశ్వరానంద స్వామి నేతృత్వంలో, సేవాశ్రమ అధ్యక్షులు శ్రీ ఆకారపు విశ్వనాథం, కార్యదర్శి శ్రీ నరహరి అధ్వర్యంలో జరిగింది. తేది. 17-02-2012న ఈ అన్నదాన కార్యక్రమాన్ని అంతర్జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి మాన్యశ్రీ వై.రాఘువులు, దక్షిణ భారత సంఘటనా కార్యదర్శి మాన్యశ్రీ సుధాంశు మోహన్ పట్నాయక్, ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీ ఆకారపు కేశవరాజు సందర్శించారు.

## గిద్దలూరు - ప్రఖండ సమావేశం

ప్రకాశం జిల్లా - గిద్దలూరు ప్రఖండ ఒద్దుల వాగు పల్లిలో తేది 3-02-2012 న ప్రఖండ సమావేశం జరిగింది. శ్రీ సాయిరామానంద స్వామి ఈ సమావేశంలో మతహింస నివారణ బిల్లును ప్రతిఘటించడం. ప్రస్తుత దేశ పరిస్థితిలో మన కర్తవ్యం, పరిషత్ ఆశయం గురించి వివరించారు. శ్రీ జాలాది అల్లూరయ్య, శ్రీ గొంటు బయ్యపురెడ్డి, శ్రీ పాలేరు బ్రహ్మానంద రెడ్డి, శ్రీ మండ్లా రంగసాయి, శ్రీ గాదం శెట్టి చిన్న గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాన్యశ్రీ అశోక్ జీ సింఘాల్ పర్యటన

**1. ఇందూరు:** తేది 10-02-2012 మాన్యశ్రీ అశోక్‌జీసింఘాల్ నిజామాబాద్ రాక సందర్భంగా 300 మోటారుసైకిళ్ళతో - శోభయాత్ర నిర్వహించబడింది. తర్వాత ప్రాంత కార్యవర్గ సభ్యులు శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ ఇంటిలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఆ తర్వాత ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్లు, న్యాయవాదులు 50 మంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో శ్రీ గోకరాజు గంగరాజు, శ్రీ యం.రామరాజు, శ్రీ ఆకారపు కేశవరాజు, శ్రీ ధనపాల్ విఠల్, శ్రీ పిట్ల కృష్ణమహరాజ్, శ్రీ ధనపాల్ సూర్యనారాయణ, శ్రీ ఏడాకుల పాండురంగారెడ్డి పాల్గొన్న వారిలో ఉన్నారు. సాయంత్రం మాన్యశ్రీ అశోక్‌జీ

ఆర్మూర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు వెళ్ళి, పూజ్య శ్రీమన్నారాయణ చిన్నజియ్యర్ స్వామిజీతో సమావేశమయ్యారు.

**2. భాగ్యనగరం:** తేది 11-02-2011న భాగ్యనగరం టోలిచౌక్ లోని శ్రీ గోకరాజు గంగరాజు స్వగృహంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాన్యశ్రీ అశోక్ జీ సింఘాల్ మాట్లాడుతూ"

1. వివిధ సంప్రదాయాలకు చెందిన పూజ్య స్వామీజీలు, వెనుకబడిన హిందూసమాజంలోని వారి వద్దకు వెళ్ళి, హిందూధర్మ విశిష్ఠత గురించి వివరించాలి. సమాజాన్ని జాగృతం చేయాలి.

2. దేవాలయాల భూములను అన్యాక్రాంతం కాకుండ చూడాలి. దేవాలయాలలో ఇతర మతస్థుల ఉద్యోగులను నియమించరాదు. దేవాలయాల ప్రాంగణంలో ఇతర మతాల వారి వ్యాపారాలు నిషేధించాలి.

3. ఓ.బి.సి. రిజర్వేషన్ 27 శాతం నుండి ముస్లిములకు ఇస్తున్న 4.5% రిజర్వేషన్‌ను వెంటనే రద్దుచేయాలి. ఈ బిల్లును రద్దుచేయడానికి మార్చి నెలలో - దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం.

శ్రీ గోకరాజు గంగరాజుగారి ఇంట్లోనే ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పూర్వ డి.జి.పి. శ్రీ అరవిందరావు, పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షులు శ్రీ జి.రాఘవరెడ్డి శ్రీ సింఘాల్‌జీతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ జి.దుర్గయ్య, శ్రీ గాల్ రెడ్డి, శ్రీ యం. రామరాజు, శ్రీ ఆకారపు కేశవరాజు, శ్రీ వెంకటేశ్వర రాజు, శ్రీమతి వరలక్ష్మి, శ్రీ టి.యాదగిరిరావు, విభాగ్ సంఘటనా కార్యదర్శి శ్రీ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## వాలెంటైన్స్‌డే కు వ్యతిరేకంగా కార్యక్రమాలు

**1. భాగ్యనగరం** : వివేకానంద జిల్లాలోని అలకపురి పార్కులో తేది 14-02-2012న విదేశీ వికృతికి ప్రతీక, యువతీ యువకులను పెడ వారిన పట్టించే వాలెంటెన్ డేను బహిష్కరించాలని సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రాంత ఉపాధ్యక్షులు శ్రీ వి. సురేందర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ వి.ప్రభాకర్,

కార్యాధక్షులు శ్రీ వి. సంజీవరావు, జిల్లాకార్యదర్శి శ్రీ ఎ.భగత్, ప్రాంత మహిళ ప్రముఖ్ శ్రీమతి వరలక్ష్మి, శ్రీ రామలింగేశ్వర శర్మ పాల్గొన్నారు.

**2. పాలమూరు:** తేది 14-02-2012న పాలమూరు గడియారం చౌరస్తాలో వాలెంటన్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ మద్ది యాదిరెడ్డి మాట్లాడుతూ "హిందూధర్మం ప్రేమకు వ్యతిరేకం కాదు. కాని ప్రేమ ముసుగులో తాత్కాలిక వ్యామోహంతో యువతీ-యువకులు పెండ్లి కాకుండనే విశృంఖల శృంగారంలో పడి, జీవితాలను నాశనం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని, అన్నారు. జిల్లా కార్యాధ్యక్షులు శ్రీ పట్లోళ్ళ లక్ష్మారెడ్డి ప్రసంగిస్తూ "విద్యార్థి దశలో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి" తల్లి-తండ్రుల అడుగు జాడలలో నడుస్తు వారిని గౌరవించాలి. వంశ కీర్తి ప్రతిష్ఠలను రక్షించుకోవాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీ సంగ విశ్వనాథ్, నగర కార్యదర్శి శ్రీ కె.కార్తీక్, జిల్లా ప్రచార ప్రముఖ్ శ్రీ నలిగేశి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## భాగవత సప్తాహ మహోత్సవం

వివేకానంద నగర్ జిల్లా - కోదండ రాంనగర్ కమ్యూనిటి హాల్‌లో తేది.12-02-2012 నుండి 18-02-2012 వరకు భాగవత సప్తాహం జరిగింది. డా॥ ఆచార్య వేణు భాగవత ప్రవచనం చేశారు. చివరి రోజున కేంద్రీయ సహకార్యదర్శి శ్రీ జి.సత్యం అతిథిగా విచ్చేసి. వ్యక్తిగత జీవనంలో ధర్మాచరణ గురించి వివరించారు. పి&టి.కాలనీ ప్రఖండ ప్రముఖ్ శ్రీ వి.రాములు "ఆరోగ్యంతో పాటు భక్తి, జ్ఞానం, ఉత్తమ సంస్కారాలు అలవరచుకోవాలి" అన్నారు. గడ్డి అన్నారం కార్పొరేటర్ శ్రీమతి బిచినేపల్లి సుభాషిణి, శ్రీ వెంకటేశ్వరరావు పాల్గొన్న భక్తులకు శ్రీ కృష్ణుని జ్ఞాపికలు, భాగవత పుస్తకాలు పంపిణీ చేశారు.

కీ.శే. శ్రీ యం. పార్థసారధి గారి జ్ఞాపకార్థం వారి సతీమణి శ్రీమతి వకుళాదేవి పేదవారికి వస్త్రదానం చేశారు. ఈ సప్తాహ కార్యక్రమంలో ప్రాంత ఉపాధ్యక్షులు శ్రీ వి.సురేందర్ రెడ్డి, భాగ్యనగర్ విభాగ్ సత్సంగ ప్రముఖ్ శ్రీ ఎన్.ఆర్.కె.రెడ్డి, ప్రాంత సహసేవా ప్రముఖ్ శ్రీ చిలుకూరి బాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీ భగత్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకట రావు పంతులు గారి స్మారక - పురస్కార ఉత్సవం

సాహితీ సమితి, రంగారెడ్డి జిల్లా రచయితల సంఘం పక్షాన - శంకరపల్లి మండల కేంద్రంలో 2011-2012 సంవత్సరమునకు గాను తేది. 12-02-2012న శ్రీ వెంకటరావు పంతులు గారి స్మారక - ధార్మిక పురస్కారంతో ప్రముఖ రచయిత్రి డా॥ భేరి సునీతా రాంమోహన్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో శ్రీ పెరుమాళ్ళ రాంరెడ్డి. శ్రీ విజయగోపాల్, శ్రీ మావుదూరి సూర్యనారాయణ, శ్రీ వడ్లూరి ఆంజనేయరాజు, డా॥ వై. కృష్ణకుమారి, డా॥ టి. వాణికుమారి, శ్రీమతి లలితా పరమేశ్వరీ, శ్రీ పి.నాగభూషణం, శ్రీ మర్పల్లి రాంరెడ్డి, శ్రీ భుజంగ రెడ్డి తదితర కవులు, రచయితలు, పండితులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట రావు పంతులు గారి సతీమణి శ్రీమతి లక్ష్మి దేవి గారిని సన్మానించడం జరిగింది. ఆ తరువాత జరిగిన సమావేశంలో పాల్గొన్న వ్యక్తులు ప్రసంగిస్తూ "డా॥ భేరి సునీతా రాంమోహన్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి, విశ్వహిందు మాస పత్రిక లాంటి ధార్మిక పత్రికలకు రచయితగా, శివానంద భారతి మాస పత్రికకు సంపాదకురాలుగా, దివ్యజ్ఞాన నికేతన్ పాఠశాలను స్థాపించి, విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చి దిద్దడంలో నేర్పరిగా, పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తూ, ఆపదలలో చిక్కుకున్న వారికి ఆర్థిక సహకారం నందిస్తున్న దాతగా, సాహితీ రంగానికి స్ఫూర్తి ప్రదాతగా, పి.హెచ్.డి.పట్టానందుకున్న ధీశాలీగా, ధార్మిక సభలలో ప్రముఖ వక్తగా రాణిస్తున్నారు", అని వారి కీర్తి ప్రతిష్టలను కొనియాడారు. సన్మాన కార్యక్రమానంతరం కవితా సమ్మేళనం జరిగింది. కవులు రచయితలు తాము స్వయంగా రచించిన గీతాలను, పద్యాలను ఆలపించి శ్రోతలను ఆనందింపజేశారు.

## ఇందూరులో శివాజీ జయంతి

తేది 19.2.2012న ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బజరంగదళ్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని దుబ్బా రోడ్‌లో గల శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి, పూజలు నిర్వహించారు. పాల్గొన్నవారికి మిఠాయిలు పంచి పెట్టారు. తరువాత జరిగిన సభలో జిల్లా కార్యదర్శి శ్రీ గంగా కిషన్ మాట్లాడుతూ, 'హిందూ ధర్మ రక్షణకు అవతరించిన మహానుభావుడు శివాజీ, యువకులు అందరు ఆయనను

ఆదర్శంగా తీసుకోవాలి' అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బజరంగదళ్ ప్రముఖ్ శ్రీ పి. స్వామి, కె. శివ, యన్. శేఖర్, ధర్మన్న, వెంకట్ తదితర బజరంగదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనహిత

### చదువుతోపాటే సంస్కారాన్ని అందించడం ఏకల విద్యాలయాల లక్ష్యం

2012 జనవరి 29 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు పాలమూరు అంచల్, ఏకల విద్యాలయాల ఆచార్యుల అభ్యాసవర్గ పాలమూరులోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ వర్గలో 23 మండలాల నుండి 185 మంది ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు. ఈ వర్గ ప్రారంభంలో పరిషత్ జిల్లా కార్యాధ్యక్షులు శ్రీ పటోళ్ళ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ "ఇక్కడ నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు నేర్పించి సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలి" అన్నారు. జిల్లా కార్యదర్శి శ్రీ సంగ విశ్వనాథ్ మాట్లాడుతూ ఏకల విద్యాలయాలు నిర్వహింపబడుతున్న గ్రామాలలో పరిషత్‌ను సమితులను ఏర్పాటు చేసి, సత్సంగాల నిర్వహణ ద్వారా హిందూజాతిలో చైతన్యం తీసుకురావాలి' అన్నారు.

కేంద్రీయ సహకార్యదర్శి శ్రీ జి. సత్యం ప్రసంగిస్తూ "మారుమూల గ్రామాలలో చదువుకు దూరంగా ఉన్న నిరుపేదవారి వద్దకు వెళ్ళి చదువుతోపాటు సంస్కారాన్ని అందిస్తున్నది ఏకలవిద్యాలయం. ఏకల విద్యాలయాల మాధ్యమంగా సమాజానికి నిజమైన సేవనందించినప్పుడే దాతల సహకారానికి సార్థకత ఏర్పడుతుంది. విద్యార్థులను ఆదర్శవంతులుగా తీర్చిదిద్దడానికి, వివేకానందుడు, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, ఛత్రపతి శివాజీ, రాణా ప్రతాప్ వంటి దేశభక్తుల కథలను బోధించాలి. వారి తల్లిదండ్రులను కలుస్తూ, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు చూపిన భక్తిమార్గం బోధించాలి. హిందూ జాతిని సమైక్య పరచి, మతమార్పిడులకు అడ్డుకట్ట వేయాలి. ముఖ్యంగా మతం మారిన మన సోదరులను తిరిగి హిందూ ధర్మంలోకి తీసుకొని రావడమే మన ఏకైక లక్ష్యం కావాలి. అందుకు అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, సామాజిక సమరసతను నిర్మాణం చేస్తూ, రాత్రింబవళ్ళు శ్రమించాలి' అన్నారు.

జిల్లా మఠ మందిర ప్రముఖ్, ప్రముఖ శిల్పి శ్రీ అసునూరి శంకరాచారి చెక్కిన

శిల్పాలు, వారు సేకరించిన గ్రంథాలు ప్రదర్శనగా ఉంచినారు. ఈ కార్యక్రమంలో శ్రీ డి. సూర్య ప్రకాశ్‌రావు, శ్రీ రామచంద్రయ్య, శ్రీ గోపాల్, పంచాక్షరి, శ్రీ డి. బుచ్చిరెడ్డి, శ్రీ క్రొత్త హన్మంతు, శ్రీ కె. రాఘవేందర్, శ్రీ కె. సుధాకర్, జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీ నలిగిగేశి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పరిగి అంచల్ - ఆచార్యుల అభ్యాసవర్గ

రంగారెడ్డి జిల్లా బంట్వారం మండలంలోని తొర్మామిడి గ్రామంలో తేది 28.1.2012 నుండి 1.2.2012 వరకు పరిగి అంచల్ అభ్యాసవర్గ జరిగినది. ఉద్ఘాటన కార్యక్రమంలో గ్రామపెద్దలు శ్రీ యస్. పురుషోత్తం రెడ్డి ఆచార్యులకు మార్గదర్శనం చేశారు. శ్రీ జె. మహేందర్, జనహిత లక్ష్యం, ఆచార్యుల విధుల గురించి వివరించారు. శ్రీశైలం ఆరోగ్యం గురించి, శ్రీ బిక్షపతి సేంద్రియ ఎరువులు, కీటక నియంత్రణ గురించి తెలిపారు. తేది 1.2.2012 న జరిగిన ముగింపు కార్యక్రమంలో కేంద్రీయ సహకార్యదర్శి శ్రీ జి. సత్యం మాట్లాడుతూ 'గ్రామాలలో మతమార్పిడి జరుగకుండా చూడవలసిన బాధ్యత మనందరిది' అన్నారు. ఈ కార్యక్రమంలో సంచ్ సమితి, గ్రామసమితి సభ్యులు శ్రీ వెంకటేశం, శ్రీ రాంచంద్రయ్య, శ్రీ రామకృష్ణ, శ్రీ నారాయణ, డా॥ అశోక్, అంచల్ అభియాన్ ప్రముఖ్ శ్రీ యన్. వెంకటయ్య, శ్రీ యం. రాములు, శ్రీ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఆచార్యుల అభ్యాసవర్గ

వరంగల్ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో తేది 31.1.2012 నుండి 4.2.2012 వరకు జిల్లా ఆచార్యుల అభ్యాసవర్గ జరిగింది. ముగింపు కార్యక్రమం సందర్భంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి రాజీవ్ చౌరస్తా వరకు శోభాయాత్ర నిర్వహించి, కోలాటం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏకల విద్యాలయాల సంభాగ్ ప్రముఖ్ శ్రీ పి. బ్రహ్మానందం మాట్లాడుతూ 'గ్రామీణ ప్రాంతాలలో సంస్కృతి, సంప్రదాయాలు అంతరించి పోతున్న నేటి తరుణంలో వాటిని పరిరక్షించు కోవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 1500 పాఠశాలలు నిర్వహిస్తున్నాము. 2013 సం॥ము నాటికి వాటి సంఖ్య రెండు వేల వరకు పెంచుతాము. వరంగల్ జిల్లాలో 184 పాఠశాలలకు తోడుగా మరో 180 పాఠశాలలు అదనంగా

నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని' అన్నారు. శ్రీ బాపురాజు, శ్రీ జి. సుధాకర్ రెడ్డి, శ్రీ పన్నీరు సారంగపాణి, వికాస తరంగిణి, లయన్స్‌క్లబ్, వాసవి క్లబ్, వనితా క్లబ్ అధ్యక్షులు శ్రీ ఇమ్మడి దామోదర్, రాపాక రమేశ్, శ్రీ బోనకుర్తి కృష్ణమూర్తి, మెతుక ధనలక్ష్మి పాల్గొన్నారు.

## శుభవార్త

*శ్రీ ప్రమోద్ ప్రభాకర్ వల్‌శంకర్*

ముంబాయి మన దేశానికి ఆర్థిక రాజధాని. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో యుపిఎ మరియు ఎన్‌సిపి పొత్తు పార్టీ ఓడిపోయింది. బిజెపి మరియు శివసేన పొత్తు పార్టీ గెలిచింది. జాతీయ రాజనీతిలో ఇది ఒక మంచి మార్పు, శుభసంకేతము. సామాన్యంగా లంచము ఇచ్చి లేక భయపెట్టి ఎన్నికల్లో గెలిచి రావటం యుపిఎ సంప్రదాయం. ఈ సంప్రదాయాన్ని ముంబాయి ప్రజలు తిరస్కరించారు. మరియు ప్రజలను మోసం చేసే యుపిఎ పార్టీకి ఒక మంచి గుణపాఠం నేర్పించారు. ఈ సమయంలో ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నాయి. రాబోయే నెలలో వాటి ఫలితాలు కూడా వస్తాయి. గోవా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్, ఉత్తరాఖండ్‌లలో ఎన్నికలు ఉన్నప్పుడు కూడా యుపిఎ ముంబాయి లాగానే ఓడిపోయి మన జాతికి మంచి రోజులు వస్తాయని వింటున్నాము. ఇది నిజం కావాలని కోరుతున్నాం.

విదేశాలకు మేలు చేసే, అంతర్జాతీయ ఇస్లామిక్ శక్తులకు మరియు అంతర్జాతీయ క్రైస్తవ శక్తులకు ఎంఎన్‌సిలకు మరియు అంతర్జాతీయ వామ శక్తులకు అన్ని విధాలుగా సహాయం చేసే, జాతికి అధికాధిక నష్టం కలిగించే విధానాలు పాటించే వారు ఈ యుపిఎ పార్టీ యొక్క ఓటమి యే జాతీయ శక్తులకు విజయము.

1. జాతి సొమ్ము దోచి విదేశీ (స్విస్) బ్యాంకులలో పెట్టేవాళ్ళు; 2. జాతి వనరులను విదేశాలకు ఉచితంగా అమ్మేవాళ్లు (సెజ్); 3. హిందువులను క్రైస్తవులుగా మార్చేటందుకు అన్ని విధాలా సహాయపడేవాళ్లు; 4. హిందూ సంస్కృతిని కావాలని, హేతుపరంగా నాశనం చేసేవాళ్ళూ రాజకీయంగా గెలిచిరావడం జాతికి దౌర్భాగ్యం. ఇప్పుడైనాసరే మిగతా ఐదు రాష్ట్రాలలోని ప్రజలు మేలుకొని ఈ దౌర్భాగ్యాన్ని అరికడతారని ఆశిస్తున్నాము.

# "బానిసత్వంపై తిరగబడ్డ అగ్ని కెరటాలు"

**- పి. యాదగిరి**

బానిసత్వం అనుభవిస్తున్న భారత జాతికి తమ బలిదానంతో వెలుగుబాటలు వేసిన ధీరాగ్రేసరులు! యువతలో నిద్రాణమైన శౌర్య పరాక్రమాలను తట్టి లేపిన యువకిశోరాలు. "ఇంక్విలాబ్ జిందాబాద్" నినాద్నానిచ్చిన విప్లవ వీరులు. రంగ్ దే బసంతీ చోళా... అంటూ గళమెత్తి చరిత్రగతిని మార్చిన యగ పురుషులు, దేశం కోసం ఎన్నిజన్మలెత్తడానికైనా సిద్ధం అంటూ నవ్వుతూ ఉరికంబం ఎక్కిన భారతీయ ఉక్కుపిండాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సఖ్‌దేవ్, మార్చి 23 నాటికి వీరు ప్రాణత్యాగం చేసి 81 సంవత్సరాలు పూర్తి అవుతుంది. అదే రోజు ఉగాది కావడం విశేషం. వీరు భారత స్వాతంత్ర్య చరిత్రలో తొలి అమరవీరులు కావడం మనందరికి గర్వకారణం.

భారత స్వాతంత్ర్యంకోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ప్రముఖంగా పేర్కొంటారు. అందుకే ఈ ముగ్గురిని షహీద్‌లని పిలుస్తారు. షహీద్ అంటే అమరత్వం అని అర్థం. దేశ చరిత్రలో అజరామర కీర్తిని పొందిన అమరవీరులుగా నిలిచారు.

భగత్‌సింగ్ ఆంగ్లేయుల పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో జన్మించారు. తాతగారైన కర్తార్‌సింగ్ సారబా తొలిగురువు. చిన్ననాడే తండ్రి కిషన్‌సింగ్‌తో పాటు పొలాల గట్ల వెంబడి తిరుగుతూ పోరాట పాఠాలను నేర్చుకున్నాడు. ఒకరోజు కిషన్‌సింగ్ తన మిత్రుడితో కలిసి భగత్‌సింగ్ వెంటరాగా పొలాల్లో నడుచుకుంటూ వెళ్ళుతున్నారు. ఇద్దరు స్నేహితులు స్వాతంత్ర్యపోరాటం గురించి చర్చిస్తూ ముందుకు నడుస్తున్నారు. కొంతదూరం వెళ్ళాక కిషన్‌సింగ్ వెనుకకుతిరిగి చూస్తే భగత్‌సింగ్ కనిపించలేదు. భగత్ అంటూ తండ్రి ఇటూ అటూ చూశాడు. వారికి కొద్ది దూరంలో భగత్‌సింగ్ పోలంలో పనిచేస్తూ కనిపించాడు. కిషన్‌సింగ్ అతని మిత్రుడు వెనుదిరిగి భగత్ వద్దకు వెళ్ళి... ఇక్కడ ఏంచేస్తున్నావు అని అడిగారు. "తుపాకీ చెట్లు నాటుతున్నాను. ఇవి పెరిగి పెద్దవై గంపెడు తుపాకులను ఇస్తాయి. వాటితో ఆంగ్లేయులను తరిమివేస్తాను అని బాల భగత్ సింగ్ సమాధానం ఇచ్చాడు. వారి మాటలు ఇక్కడితో ముగుస్తాయి. కాని భగత్ సింగ్‌లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయాలనే ఆలోచన ఇక్కడే బలంగా నాటుకుందని ఆయన జీవితం

చెప్పకనే చెబుతుంది.

భగత్‌సింగ్‌ను అత్యంత కలవరపాటుకు గురిచేసిన ఘటన జలియన్‌వాలాబాగ్ మారణ హోమం. దేశ ప్రజల రక్తంతో తడిసిన మట్టిని భద్రపరచుకొని రోజు ఆరాధించేవాడు.

భగత్‌సింగ్ ప్రధాన అనుచరుల్లో లూథియానాకు చెందిన సుఖ్‌దేవ్ థాపర్‌ఒకరు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోషియేషన్‌లో ముఖ్యనాయకుడు. లాహోర్‌నేషనల్ కాలేజీలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికిస్టడీసర్కిల్ (కేంద్రాన్ని) నడిపించాడు. యువతను దేశ స్వాతంత్ర్య పోరాటం కోసం ఉత్తేజితులను చేయడం. సాంఘిక దురాచారాలను అరికట్టడం ఆశయాలుగా ముందుకు నడిచాడు.

శివరాం హరి రాజ్‌గురు మహారాష్ట్ర పూణేకుచెందిన యువకుడు. అమోఘమైన తెలివితేటలు కలవాడు. తుపాకీ పేల్చడంలో చక్కటి నేర్పుగలవాడు. అందరు గన్‌మెన్‌ఆఫ్ హెచ్.యస్.ఆర్.ఎ. (హిందుస్థాన్ సోషలస్ట్ రిపబ్లికన్ అసోయేషన్) అని పిలిచేవారు. భగత్‌సింగ్‌కు వెన్నంటి ఉండే ముఖ్యమైన సహచరుడు, సన్నిహితుడు. ఈ ముగ్గురు హెచ. యస్.ఆర్.ఎ.లో కీలక నాయకత్వ బాధ్యతలు నిర్వహించేవారు.

దేశ స్వాతంత్ర్య ఉద్యమం మహాత్మగాంధీ నేతృత్వంలో ఉవ్వెత్తునసాగుతోంది. గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభించారు. ఆ బాలగోపాలం సహాయనిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఉత్తర ప్రదేశ్ చౌరీచౌరాలో ఉద్యమం హింసాత్మకంగా మారడంతో గాంధీజీ ఉద్యమాన్ని అర్థాంతరంగా ఆపివేశారు. గాంధీజీ అహింసా వాదంపై అసంతృప్తి చెందిన సింగ్ యువ విప్లవోద్యమంలో చేరి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమించారు.

1928లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్‌జాన్‌సైమన్ నేతృత్వంలో ఆంగ్లేయ ప్రభుత్వం కమీషన్‌ను వేసింది. అయితే కమీషన్‌లో ఒక్క భారతీయుడిని కూడా నియమించకపోవడంతో.. భారత రాజకీయ పార్టీలు 'సైమన్' గోబ్యాక్ అని తిరస్కరించాయి. బహిష్కరించాయి. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. 30 అక్టోబర్ 1928న కమీషన్ లోహోర్ సందర్శించినప్పుడు... సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా లాలాలజపతిరాయ్ నేతృత్వంలో అహింసాఉద్యమం జరిగింది.

దేశవాప్తంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమానికి లాల్–బాల్–పాల్ త్రయం నేతృత్వం వహించారు. దక్షిణాదిన బాల్– బాలగంగాధర్‌తిలక్; తూర్పున – పాల్ – బిపిన్ చంద్రపాల్; పశ్చిమాన పంజాబ్ కేంద్రంగా లాల్– లాలజపతిరాయ్ ఆంగ్లేయులకు ఎదురునిలచి అహింసాపద్ధతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు.

లోహోర్‌లో సైమన్ గోబ్యాక్ ఉద్యమంలో పోలీస్‌లు లాఠీచార్జి చేశారు. ఫలితంగా లాలాజీ ఛాతిపై తీవ్రమైన గాయలైనాయి. నా ఒంటి పై పడ్డ బ్రిటీష్‌వాడి లాఠీదెబ్బ అది వాడి చావు దెబ్బ కావాలి "అని అంటూ లాలాజీ కన్నుమూశారు.

ఈ ఘటనను కళ్ళార చూసిన భగత్‌సింగ్ ప్రతికారం తీర్చుకోవాలనుకున్నారు. లాలాజీ మృతికీ కారణమైన పోలీస్ అధికారి స్కాట్‌ను హతామార్చడానికి తన సహచరులైన రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో పథకం వేశారు. వారి ప్లాన్‌ప్రకారం స్కాట్‌ను చంపాలి.... కానితొందర పాటులో డిఎస్పీ సాండర్స్‌ను కాల్చిచంపారు. ఈ ఉదంతం తర్వాత ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్ళి పోయారు.

విప్లకారులను అణచే దిశగా భారత రక్షణ చట్టమును బ్రిటీష్ ప్రభుత్వం రూపొందించింది. అయితే శాసన మండలి అమోదం లభించలేదు. కానీ ప్రజాహితం కోసమేనంటూ ప్రత్యేక శాసనం క్రింద ఈ చట్టాన్ని ఆమోదింపచేసే ప్రయత్నంలో ఆంగ్లేయ ప్రభుత్వం ఉంది. 9 ఎప్రిల్ 1929న చట్టం ఆమోదితం కానున్న పార్లమెంట్‌పై భగత్‌సింగ్, బటుకేశ్వర్‌దత్‌లు బాంబు విసిరారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదించారు. బాంబుదాడి వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కరపత్రాలను విసిరేశారు. వాటిలో.... "వ్యక్తులను చంపడం సులభమైనప్పటికీ సిద్ధాంతాలను సమాధిచేయలేరు. గొప్ప సామ్రాజ్యాలు కూలిపోయినా సిద్ధాంతాలు మాత్రం సజీవంగానే ఉంటాయి".... "అని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. తరువాత పోలీసులకు లొంగిపోయారు. 12జూన్ 1929న భగత్‌సింగ్, బటుకేశ్వర్ దత్‌లను "జీవితకాల దేశ బహిష్కరణ" చేస్తూ కోర్టుతీర్పు నిచ్చింది.

భగత్‌సింగ్ అరెస్టుఅనంతరం విచారణలో... సాండర్స్‌హత్యకు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లే కారణమని కోర్టు నిర్ధారించింది. భారత స్వాతంత్ర్యానికి తన గళాన్నివినిపించడం కోసం కోర్టునే ఒక ప్రచార వేదికగా మలచుకోవడానికి భగత్‌సింగ్ నిర్ణయించుకున్నాడు. హత్యా నేరాన్ని అంగీకరించిన సింగ్ విచారణ సమయంలో

బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశారు.

ఖైదీల హక్కుల కోసం జైలులో 64 రోజులు నిరాహారదీక్ష చేశారు. ఆంగ్లేయులు తలొగ్గడంతో దీక్ష విరమించారు. దీంతో దేశవ్యాప్తంగా భగత్‌సింగ్‌కు ఆదరణ పెరిగింది. 404 పేజీల డైరీ రాశాడు.... "జీవిత లక్ష్య మంటే మనస్సును నియంత్రించడం ఎంత మాత్రం కాదు. దానిని సామరస్యంగా వృద్ధిచేయాలి. భవిషత్తులో మోక్షం పొందడం కాదు. సౌందర్యం, మంచితనం ఆలోచనే కాక, దైనందిన వాస్తవ అనుభవంలోనూ ఉంటాయి. సామాజిక పురోగతి ఏ కొందరి ప్రతిష్టలపై కాక ప్రజాస్వామ్య ప్రగతిపై ఆధారపడి ఉంటుంది. సామాజిక, రాజకీయ, వ్యక్తిగత జీవితంలోనూ సమప్రాధాన్యత కల్పించడంతోనే విశ్వజనీన సహోదరత్వం సాధ్యమవుతుంది." అంటారు.

తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరితీయకుండా కాల్పుల బృందంచేత హతమార్చాలని జైలులో ఉన్నప్పుడే భగత్‌సింగ్ వైస్రాయికి లేఖ రాశాడు. క్షమాబిక్ష ముసాయిదా లేఖపై సంతకం కోసం తన మిత్రుడు ప్రన్నత్‌మెహతా ఆయన్ను ఉరితీయడానికి నాలుగురోజుల ముందు మార్చి 20న జైలులో కలిశారు. ఇందుకు భగత్‌సింగ్ నిరాకరించారు.

భగత్‌సింగ్ తాను తీవ్రమైన ఒత్తిడి పరిస్థితుల్లోనే తలవెంట్రుకలు కత్తిరించడం, గడ్డం గీకుకోవడం జరిగిందన్నారు. దేశ సేవకోసమే అదంతా తన సహచరులు... సిక్కు రూపాన్ని మార్చే విధంగా ఒత్తిడి చేశారని... ఘదర్ విప్లవకారుడు సిక్కువర్గంలో ప్రముఖుడు రణధీర్‌సింగ్‌తో చెప్పారు. "పంచ్ ప్యారేనుంచి అమృత్‌ను పొందాలని ఉరితీయడానికి ముందు ఆఖరి కోరికగా భగత్‌సింగ్ తెలిపారు. ఇందుకు ఆంగ్లేయులు నిరాకరించారు.

ఈ ముగ్గురు విప్లవ మిత్రులపైన పండిట్ రాంప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర్ ఆజాద్‌ల ప్రభావం బలంగా ఉండేది "సర్ఫరోశికీ తమన్నా, అబ్‌హమారే దిల్‌మెహై, దేఖ్‌నా హై జోర్‌కిత్‌నా బాజుఏ కాతిల్మేహై! " అనే రాంప్రసాద్ బిస్మిల్ కవితను నిజం చేస్తూ ముందుకు వెళ్ళారు. (భావం : ఈ సుదీర్ఘ ప్రయాణంలో మా ఏకైక కోరిక దేశానికి స్వాతంత్ర్యం సాధించడం. అదే మాహృదయంనిండా ఉంది. తల నరికే (ఉరితీసే) కసాయివాని చేతుల్లో ఎంత బలముందో చూద్దాం...!)

సుఖ్ దేవ్‌ను ఉరితీయడానికి ముందు ఆయన మహాత్మాగాంధీకి లేఖరాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మాగాంధీ అనుసరిస్తున్న అతివాద, మితవాద దోరణిని ఘాటుగా విమర్శించారు.

23 మార్చి 1931న భగత్‌సింగ్‌తోపాటు ఆయన అనుచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను లాహోర్‌లో ఉరితీశారు. అప్పటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం "ఏమిజరిగిందో ప్రజలు తెలుసుకునేలోగానే ఆ ముగ్గురు వీరులను ఉరితీయాలనుకున్నారు. ముందురోజు రాత్రి 7గం॥ల ప్రాంతంలో జైలులోపలినుంచి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూనినాదాలు వినిపించాయి. సట్లైజ్‌నది ఒడ్డున ఉన్న హుస్సేనివాలాలో వీరి అంత్యక్రియలు జరిగాయి. ఈ తతంగమంతా ఆంగ్లేయాధికారులు దగ్గరుండి మరీజరిపించారు. వాస్తవానికి ప్రకటించిన సమయానికి ఉరితీయాలి. ఉరి తీసినతరువాత పోస్టుమార్టం నిర్వహించాలి. అనంతరం బంధువులకు అప్పగించాలి. కాని అలాజరుగలేదు. ప్రజలకు, సంబంధీకులకు సమాచారంఇవ్వకుండానే శవాలను లారీలో తీసుకెళ్ళి దహనం చేసేశారు. ఈ విధంగా చేయడం వల్ల విప్లవీరుల ఉరితీత అనుమానాస్పదమైంది. "మార్టెడ్డోమ్ ఆఫ్ షాహిద్ భగత్‌సింగ్ – సీక్రెట్స్ అన్ఫ్వొల్డెడ్ బై యాన్ ఇంటలిజెన్స్‌బ్యూరో ఎజెంట్ ఆఫ్ బ్రిటిష్" – ఇండియా నిఘాసంస్థ ప్రతినిధి వెలువరించిన రహస్యాలు అనే శీర్షికతో ఒక పుస్తకాన్ని కె.ఎస్. కుంద్రా, జి.ఎస్. సింధ్రా 28 అక్టోబర్ 2005న ముద్రించారు. "సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు అర్థ స్పృహకు చేరుకునే విధంగా ఉరితీశారు. తరువాత వారినిజైలు వెనుక భాగం నుంచి బయటకు తీసుకెళ్ళి సాండర్స్ కుటుంబంచేత చంపించారని సదరుపుస్తకం స్పష్టం చేసింది. అంతేకాక ఇందతా "ఆపరేషన్‌ట్రోజన్ హర్స్" పేరుతో జైలు కార్యంగా ఆరోపించింది."

"మేము దేశంకోసం చావు దెబ్బలుతింటాం, ఎంతటి బీదరికాన్నైనా అనుభవిస్తాం, నవనవోన్మేషిత జీవితాన్ని అర్పిస్తాం.... వేయి మాటలెందుకు మా జీవన కుసుమాలను దేశమాతచరణాల ముందు సమర్పిస్తాం.... అన్న స్వామి రామతీర్థ మాటలను అక్షర సత్యాలను చేశారు సర్ధార్ భగత్‌సింగ్, శివరాం హరి రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ధాపర్‌లు. ఈ నూతన సంవత్సరంలో ఆ అమరవీరుల త్యాగాలు దేశ ప్రజలకు ప్రేరణ కల్గిస్తాయని ఆశిద్దాం...

# రామనామం జపిద్దాం ! రామకార్యం సాధిద్దాం!!

-డి.జి. విజయలక్ష్మి



'ప్రయోజన మనుద్దిశ్యనమన్దోపి ప్రవర్తతి' అన్నాడోకవి. ప్రయోజనం ఆశించకుండా మూఢుడు కూడా పనిచేయడట. అందులోనూ ఏ పనిచేయమన్నా నాకేంటి? అనేది నేటి సమాజవైఖరి. అందుకే ముందు ఫలితాలు తెలుసుకొని పని ప్రారంభం చేద్దాం.

"పూజాకోటి సమంస్తోత్రం, స్తోత్ర కోటి సమోజపః" అని శాస్త్రవాక్యం. కోటి పూజలు ఒక స్తోత్రముతో సమానము. కోటి స్తోత్రాలు ఒక జపముతో సమానమని అర్థం. మనకిష్టమైన భగవంతుని నామాన్ని లక్షలు, కోట్లమార్లు యథాశక్తి జపించటం వల్ల భగవంతుడు సంప్రీతుడై మన కోర్కెలు నెరవేర్చుతాడనేది హైందవ విశ్వాసమే కాదు శాస్త్ర ప్రమాణం కూడా.

ఈ జపం చేసే విధానాన్ని మూడురకాలుగా చెప్తారు.

**1. వాచికం:** గట్టిగా, స్పష్టంగా, స్వరబద్ధంగా ఉచ్చరించటం. వాచిక జపం వల్ల సాధకుడు త్వరగా అలసిపోవటమే కాక అనుకున్న జపసంఖ్య పూర్తి చేయడానికి ఎక్కువ సమయం పడుతుంది.

**2. ఉపాంశువు:** మెల్లగా, శబ్దం వినబడకుండా పెదవులు మాత్రమే కదులుతూ చేసే జపం. ఇది సర్వసాధారణంగా ఎక్కువ మంది ఆచరించే పద్ధతి.

**3. మానసికం:** మౌనంగా, నిశ్శబ్దంగా చేయటం. ఇది యోగులు చేసే విధానం. కొత్తగా సాధన చేసేవారికి ఈ స్థితిలో నిద్ర వచ్చే ప్రమాదముంది. కనుక ఉపాంశుతో మొదలుపెట్టి క్రమంగా మానసిక జపం చేయటం ఉత్తమం.

**అసలు జపం అంటే ఏమిటి?**

**జకారో జన్మవిచ్ఛేదః పకారః పాపనాశనః ।**
**తస్మాజ్జపఇతిప్రోక్తో జన్మపాప వినాశకః।**

జ= జన్మనాశమును, ప = పాప నాశమును సూచించును. కనుక జనన మరణములనే పాపము లేకుండా మోక్షమిచ్చేది జపమని శాస్త్రవచనం. అయితే ఆ మోక్షాన్ని మనం పోయాక చూస్తామో మరి బ్రతికుండగా ఏమైనా ఫలితముంటుందా అని సందేహించనక్కరలేదు. ఎలాంటి ఫలితమో కూడా చెప్తోంది శాస్త్రం.

**యక్షరక్షః పిశాచాశ్చ గ్రహాః సర్వే చ భీషణాః ।**
**జాపినం నోపసర్పంతి భయభీతాః సమంతతాః॥**

అన్ని దిక్కులలో వుండే గ్రహములు, భూతపిశాచములు, యక్ష రాక్షసులు భయముతో నిత్యమూ జపముచేయువారి దరి చేరవు అని భావం. అంతే కాదు

**జపేన శమయేదశేషం యత్తత్కృతం జన్మపరంపరాసు ।**
**జపేన భోగాన్ జయతే చ మృత్యుః జపేన సిద్ధిం లభతే చ ముక్తిం ॥**

జపము చేయటం వలన జన్మజన్మల పాపము నిశ్శేషంగా పోతుంది. భోగాలు సమకూరతాయి. మృత్యువును జయించవచ్చు. అష్టనిధుల సిద్ధి కల్గుతుంది. జపము వల్ల మోక్షము కల్గుతుంది అని కూడా చెప్పబడింది. జపం చేయటం వల్ల ఇన్ని ఫలితాలున్నాయి.

అయితే జపం చేసేటప్పుడు ఎలాంటి నియమాలు పాటించాలి? అనే వివరణ కూడా శాస్త్రాల్లో ఉంది. జింక చర్మముపై కూర్చుని జపం చేస్తే జ్ఞానం, పులి చర్మముపై కూర్చుని చేస్తే మోక్షము, దర్భాసనముపై కూర్చుని చేస్తే త్వరగా సిద్ధిస్తుందట. అలాగే తూర్పుముఖంగా కూర్చుని చేస్తే వశీకరణము, పడమరవైపు తిరిగి చేస్తే ధనము, ఉత్తరపు దిక్కుకు తిరిగి జపం చేస్తే శాంతి, దక్షిణం వైపు శత్రుజయము కల్గుతుందట.

జపం చేస్తున్నప్పుడు జపమాల క్రిందపడితే మూలమంత్రము 108 సార్లు జపించాలి. సమస్త శబ్దములకు మూలం 50 అక్షరాలే కదా! అవన్నీ పఠిస్తే ఫలితం వస్తుందనుకోవడం పొరపాటు. వేదోక్తవిధిలో ఏ బీజాక్షరమునకు ఏ దేవత అధిపతో తెలుసుకొని అవి పల్కినప్పుడే ఆ దేవత అనుగ్రహం వుంటుంది.

ఉదా॥ రామనామం జపించాలనుకోండి 'ర' అగ్ని బీజము. అంటే దహించే గుణము కలది. 'ఆ' వాయు బీజము, సర్వవ్యాప్తి కలది. 'మ' ఆకాశబీజము.

శత్రుమోహితము (ర+అ+మ=రామ). ఈ రామజపం నిరంతం చేసేవాడికి అంత్యకాలమున కుడిచెవిలో రామనామముపదేశించిన జన్మరాహిత్యము కల్గుతుందని శాస్త్రం. రామజపం చేస్తే రాముడు పడినన్ని కష్టాలు పడతారని, సీతమ్మ పేరు పెడితే సీత కష్టాలు పడతామనేది దురూహ మాత్రమే. వారి పేరు పెట్టడం వల్ల వారి అనుగ్రహం మన బిడ్డమీద వుంటుందన్నది వాస్తవం.

అసలు రామ అన్న రెండక్షరాల మాట మానవ జీవితానికి రమ్యమైన బాట అంటారు విజ్ఞులు. 'రామ' నామములోని రకారము చిత్తు, అకారం సత్, మకారం ఆనందమని (ర+అ+మ) నాశనము లేని సచ్చిదానందమే రామనామమని తత్వజ్ఞులంటారు. రకారం వైరాగ్యానికి, అకారం జ్ఞానానికి, మకారం భక్తికి హేతువులని, రామనామ జపం చేస్తే ఈ మూడింటిని పొందగలమని ఆధ్యాత్మికులంటారు. అంతేకాదు 'తర్జనం యమదూతానాం, రామరామేతి గర్జనం' అంటే యమకింకరులు కూడా సదా రామనామం జపించేవారి దగ్గరికి వెళ్ళడానికి భయపడతారని అర్థం.

రామనామ జప మహిమ తెలిశాక చేయకుండా ఎవరుంటారు? నామం జపిస్తేనే ఇంత పుణ్యముంటే ఆయన దర్శనం ఇంకెంత పుణ్యమో! అందుకే ఊరూరా, వాడవాడలా రామమందిరాలు నిర్మించుకొని ఆరాధిస్తున్నాం! ముఖ్యంగా శ్రీరాముడు పుట్టిన రోజు (చైత్ర శుద్ధ నవమి) విశేష పూజలు చేస్తుంటాం. ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు శ్రీరామ నవరాత్రులు, లేక వసంత నవరాత్రులుగా 9 రోజులు పూజలు, భజనలు రామాయణ ప్రవచనాలు, ధార్మిక ఉపన్యాసాలతో పండగ చేసుకుంటాం. చివరి రోజు సీతారాముల కల్యాణాలు జరుగుతాయి ఆలయాల్లో.

ఇక మన పరిషత్ సత్సంగాల్లో రామనవరాత్రుల్లో విశేష పూజలతో బాటు, రామజన్మ భూమిలో సత్వర రామ మందిర నిర్మాణం జరగాలని సంకల్పం తీసుకొని శ్రీరామ విజయమంత్రం (శ్రీరామ జయరామ జయజయరామ అంటూ) జపించటం తప్పనిసరిగా వుంటుంది.

ఈ సంవత్సరం కూడా విజయమంత్రం జపిద్దాం! కోర్టుల్లో పరిపూర్ణ విజయం కల్గాలనే సంకల్పంతో జపిద్దాం! మనందరి భక్తి పునాదిగా, సంకల్పాలన్నీ సాకారమై అయోధ్యలో భవ్యమందిరం వెలుస్తుంది.!

# అమరనాథ్ క్షేత్రంగా ప్రకటించాలి

విశ్వహిందూ పరిషత్ ప్రతినిధిమండలి – బాబా అమరనాథ్ శ్రేయిన్ బోర్డు యొక్క ముఖ్య కార్యనిర్వాహణాధికారి రామ్‌కుమార్ గోపాల్‌తో 2011 డిసెంబరు 9న కలిసి శ్రీ అమరనాథ్ యాత్రా నిర్వహణ సంబంధంలో, బోర్డు యొక్క అధ్యక్షులు గౌరవనీయ గవర్నర్ పేరున ఒక విజ్ఞాపక పత్రము సమర్పించింది.

విశ్వహిందూ పరిషత్ – బోర్డు యొక్క రాజ్యాంగ కర్తవ్య పాలనలో రాబోవు అడ్డంకులను దూరం చేయడానికి తన సేవలను అందిస్తూ. ఈ యాత్ర పవిత్రతను కాపాడడానికి, క్షేమంగా నిర్వహణ జరగడానికి కొన్ని సలహాలను కూడ ఇచ్చింది. తిరుపతి, మాతా వైష్ణవి దేవి, కురుక్షేత్రం వంటి తీర్థాల పద్ధతిలోనే ఈ పవిత్ర గుహకు వెళ్ళబడు అన్ని మార్గాలను కలిపి ఉంచబడే క్షేత్రాన్ని అమరనాథ్ క్షేత్రంగా ప్రకటించాలి. పహల్‌గావ్ మరియు బాల్‌టాల్‌లో 15–20 వేల మందికి ఉపయోగపడే పద్ధతిలో నివాసాన్ని నిర్మాణం చేయాలి.

డా॥ సురేంద్రకుమార్ జైన్ (కేంద్రీయకార్యదర్శి, విశ్వహిందూ పరిషత్) అధ్యక్షతలో ఈ ప్రతినిధి మండలి స్పష్ట పరిచిందేమనగా యాత్రా మూహూర్తము, యాత్రాకాలము మరియు స్వరూపం నిర్ణయం చేయడం బోర్డు యొక్క అధికారం క్షేత్రం బయట ఉండాలి. యాత్రను క్షేమంగా నడపడం, వ్యవస్థ, సురక్ష వంటి పనులు చేసే బాధ్యత బోర్డుకు అప్పగించాలి. మూహుర్తం, కాలవ్యవధి మరియు స్వరూపం ఈ పవిత్ర ధార్మిక యాత్రా అంతరంగిక వ్యవహారంలో జ్యోక్యం చేసుకొనె అధికారం బోర్డుకు ఇవ్వబడలేదు. భారతీయ రాజ్యాంగం యొక్క ఆర్టికల్ 25,26, సుప్రీం కోర్టు ఎన్నో నిర్ణయాలు మరియు న్యాయమూర్తి ప్రమోద్ కొహలీ నిర్ణయాను సారం బోర్డు యొక్క ఈ ప్రయత్నం హిందువుల ధార్మిక వ్యవహారాలలో జ్యోక్యంగా భావించబడుతుంది. ఈ విషయాన్ని నిర్ణయించే అధికారం కేవలం పూజ్యసాధూతులకే ఉంటుంది. వారు హిందూ పరంపరలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకుంటారు. పరంపరానుసారంగా ఈ యాత్ర జ్యేష్ఠ పూర్ణిమ నుండి ప్రారంభం కావాలి. ఒక వేళ వాతావరణం మరియు మొదలగునని అనుకూలం కాకపోతే యాత్రకు అనుకూలమయ్యే వరకు ఆపవచ్చును.

*(మిగతా 54వ పుటలో)*

# భగవంతుడు ప్రసాదించింది హిందూ ధర్మం

*భాగ్యనగరం - వనస్థలిపురం శ్రీలక్ష్మీ - గణపతి దేవాలయాల ప్రాంగణంలో **తేది:** 24-2-2012న హిందూసంస్కృతి - దేవాలయాల పాత్ర అంశంపై జరిగిన సభలో - విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యాధ్యక్షులు డా॥ ప్రవీణ్ భాయి తొగడియా ప్రసంగ పాఠం.*

హిందూధర్మం సర్వశ్రేష్ఠమైనది. భగవంతుడు ప్రసాదించింది. సనాతనమైనది. ప్రపంచంలోనే మహోన్నతమైనది హిందూ ధర్మం ఒకటే. ఇస్లాం, క్రైస్తవంలో ధర్మంలేదు. అవి మతాలు. ఉపాసన మార్గాలు మాత్రమే.

**ధర్మం మనకేమిస్తుంది : -** ధర్మం ద్వారా ఆహారం, ఇల్లు, విద్య, ఉద్యోగం, ధనం, కుటుంబం, సంతానం అన్నీ కలుగుతాయి. అర్థ, కామాలకు మూలం ధర్మం అని శాస్త్రం చేబుతుంది. ధర్మం వలన జ్ఞానం, అర్థం లభిస్తాయి. చతుర్విధ ఫల పురుషార్థాలలో మొదటిది ధర్మం.

మానవ జీవన యాత్ర కొనసాగాలంటే ఆహారంకావాలి. ఆహారానికి అర్థం కావాలి. డబ్బు మాత్రమే ఉంటే సరిపోతుందా? కుటుంబం కూడ కావాలి.

**అర్థం (ధనం) ఎక్కడి నుండి వస్తుంది ? :** మనం ఆచారించే ధర్మాచరణ ద్వారా భగవంతుడు ధనం ప్రసాదిస్తాడు. ధర్మం ద్వారానే అర్థం. కామం, మోక్షం సాధించబడుతాయి. భౌతిక సుఖాలైన అర్థకామాలు ధర్మాచరణ ద్వారానే లభిస్తాయి. ధర్మం ద్వారానే పునర్జన్మ లభిస్తుంది.

**ధర్మం మూడు రకాలుగా లభిస్తుంది.**

**1. మందిరం :** భగవంతుని వైపు తీసుకొని వెళ్లే మార్గం మందిరం. ధర్మ సాధనకు కేంద్రం మందిరం. మనకు సంస్కృతి, సభ్యతలు నేర్పే కేంద్రం మందిరం. ప్రాణ ప్రతిష్ఠగల విగ్రహం పూజ, అర్చన, ద్వారా అన్ని శుభాలు చేకూరుతాయి. ఇస్లాం, క్రైస్తవంలలో పూజ, అర్చన పద్దతి లేదు.

**2. పరంపర :** గోమాత పూజ, తులసి మాత పూజ, సూర్యునికి అర్ఘ్యం, అన్నదానం, విద్యా దానం, తదితర సదాచారం ద్వారా ధర్మం అలవడుతుంది.

**3. మంత్రోచ్ఛారణ :** వేదంలో భగవంతుని మంత్రాలు ఉన్నాయి. వాటిని నిరంతరం జపించడం ద్వారా వేద విధులను నిర్వర్తించడం ద్వారా ధర్మం లభిస్తుంది.

**ధర్మాచరణ వల్ల ధనం ఎలా లభిస్తుంది ?**

మందిరంలో భగవంతుని పూజతో పాటు లక్షిని పూజిస్తాం. లక్ష్మీదేవి ధనాన్ని ప్రసాదించే దేవత. లక్ష్మి దేవి ఎలా ప్రసన్నమౌతుంది, లక్ష్మీదేవి ప్రతి నిధులైన వృద్ధమహిళల సేవ చేస్తే ప్రసన్నమౌతుంది. వృద్ధులైన తల్లిదండ్రుల సేవ చేస్తేలక్ష్మీదేవి ప్రసన్నమౌతుంది. అనాధ వృద్ధులను ఆదరించాలి. అన్నం పెట్టాలి. దీనజన సేవ ద్వారా ఆయుష్యం, ఆరోగ్యం, ఐశ్వర్యం అన్ని లభిస్తాయి.

ధర్మం ద్వారా విద్య, వ్యాపారం, ఉద్యోగం అన్ని లభిస్తాయి. మన పూర్వీకులు ధర్మాచరణ ద్వారా సకలం సాధించారు. ధర్మం ద్వారా ధనం, మోక్షం లభిస్తాయి. ధర్మం ద్వారానే సృష్టి నడుస్తుంది. మందిరం ధర్మార్థకామ మోక్షాలకు కేంద్రం. మందిరం సమాజ చైతన్య కేంద్రం కావాలి.

మందింరంలో ప్రతిరోజు 200మంది కలుసుకోవాలి. ప్రతిఆదివారం 2000మంది మహా హారతి చేయాలి. మందిరాలకు ప్రజలు ఇచ్చిన ధనాన్ని సామాజిక చైతన్యానికి వినియోగించాలి. మందిరంపై ప్రభుత్వ అధికారం ఉండరాదు. ప్రభుత్వంమందిరాల ధనం – ఒక లక్షకోట్లు స్వాధీనం చేసుకుంది. తిరుపతి, వైష్ణవీదేవి, అంబాజీదేవి, ఉజ్జయినీ, మందిరాలను స్వాధీన పరచుకుంది. రాజకీయ నేతలు తల్లి పాలేత్రాగి పెరిగారా ? మశీదులు, చర్చీల వ్యవహారాలలో తలదూర్చే సాహసం వారి కుందా?

హిందూ దేవాలయాల నిర్వహణకు ట్రస్టులను నిర్మాణం చేయాలి. దేవాలయాల ధనాన్ని హిందూధర్మాన్ని, సంస్కృతిని కాపాడడానికివినియోగించాలి. అంటే ధర్మప్రసారం, అన్నదానం, విద్యాదానం, ప్రాణదాసం (ఆసుపత్రులు) రక్తదానం, జలదానం, కన్యాదానం (వివాహది) తదితర శుభకార్యాలకు ఈ ధనాన్ని వినియోగించాలి. పేదలకు మందులు, రక్తం ఉచితంగా ఇవ్వాలి. తల్లిదండ్రులకు ఒక రూపాయి ఖర్చులేకుండ. (కన్యాదానం) పేద అమ్మాయిల వివాహం జరిపించాలి. ధర్మం అంటే – ధనాన్ని దానం చేయడం అనే ఇంకొక అర్థం కూడా వస్తుంది. ప్రతిహిందువు స్నానం చేసిన తర్వాత హిందూ సమాజ సంక్షేమం కొరకు 1 రూ॥

10రూ॥ 100–500 రూ॥ ప్రతిరోజు సమర్పించాలి.

ఒక కోటి మంది 1రూ॥ మొదలుకొని 500 వరకు ప్రతిరోజు దానం చేస్తే బీదవారికి, ఆహారం, విద్య, వైద్యం లభిస్తాయి. సమాజంలో చైతన్యం వస్తుంది. ధర్మ, సంస్కృతులు రక్షించబడతాయి. మందిరం కేంద్రంగా వారానికి ఒకసారి బాల సంస్కార కేంద్రాన్ని (ఆదివారం) నడపాలి. దేవాలయం మాధ్యమంగా 200 మంది పేద విద్యార్థులకు, భోజన వసతుల నిర్వహణ జరగాలి. చిన్న దేవాలయాలలో కనీసం ఇద్దరు విద్యార్థులకైన ఈలాంటి సౌకర్యాలు లభించాలి.

మందిరం – సమాజ ఐక్యతను నిర్మాణంచేస్తుంది. జాతి, కుల, వర్గ, ప్రాంతాలకు అతీతంగా సమైక్యత వస్తుంది. మందిరానికి వెళ్ళే వారిలో, బ్రాహ్మణులు, అబ్రాహ్మణులు ఎవరో తెలియదు. అందరు వెళ్ళుతారు. హిందూసమాజంలో ఒక కుటుంబ వాతావరణం ఏర్పడుతుంది.

దేశంలో క్రమక్రమంగా హిందూవుల సంఖ్య తగ్గుతుంది. దేశస్వాతంత్ర్యం సమయంలో ఈ దేశంలో 30 కోట్లమంది హిందువులు ఉన్నారు. ఇప్పుడు 90 కోట్లమంది ఉన్నారు. అనాడు 3 కోట్ల మంది ఉన్నా అల్పసంఖ్యాకులైన ముస్లిం –క్రైస్తవులు ఇప్పుడు30 కోట్లకు పెరిగారు. అంటే రెండు రెట్లు ఎక్కువగా పెరిగారు. మైనారిటీలు అమితమైన సంతానం ద్వారా, మత మార్పిడి ద్వారా నిరంతరం తమ జన సంఖ్య పెంచుకొంటునే ఉన్నారు. నాగాలాండ్, కాశ్మీరు, కేరళలో హిందువుల సంఖ్య తగ్గిపోయింది.

నేను (ప్రవీణ్‌తొగడియా) నిన్న ఒరిస్సాలోని సుందరగడ్ అనే గ్రామంలో ఉన్నాను. అక్కడ 102 గ్రామాలకు చెందిన 3125 మంది తిరిగి హిందూధర్మాన్ని స్వీకరించారు. దేశంలో మత మార్పిడి జరగకుండ చూడాలి. మతం మారిన వారిని తిరిగి హిందూధర్మంలోకి తీసుకొని రావాలి. మత మార్పిడి ఇలానే కొనసాగితే భారత్ అతిత్వరలోనే పాకిస్తాన్‌గా మారుతుంది.

గత 28 సం॥రాల నుండి నేను (ప్రవీణ్‌భాయి) హిందూ సంఘటనాకార్యంలో పనిచేస్తున్నాను. మత తత్వ ముద్రపడిన మానుకోను. హిందూ ధర్మానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తాను. హిందూధర్మాన్ని  హిందువులే రక్షించుకోవాలి. ఒవైసీ,

లేదా ఇమాం బుకారీ రక్షిస్తాడా ?

భారత్‌లో మన ధర్మం రక్షించబడితేనే, ఈ దేశంలో హిందువులు, హిందూ కుటుంబాలు, రక్షించబడుతాయి. హిందూ ధర్మ రక్షణకై విశ్వహిందూ పరిషత్ నిరంతరం పనిచేస్తున్నది. ఈ పవిత్రకార్యానికి మన వంతు సహాయసహకారాలు అందించాలి. మన సంపాదనలో 10/- రూ॥ లు మొదలుకొని 10,000 వరకు నిధిని సమర్పించాలి.

పాలు ఇవ్వని గోవు వలన ఏమైన లాభమా ? అవును. గోమూత్రం, గోమయం, వలన ప్రతిరోజు 50రూ॥లు ఆదాయం వస్తుంది. గో ఆధారిత ఉత్పత్తులు జరగాలి. గోమయం ద్వారా – అగర్ బత్తీలు, షాంపో, క్రీమ్, ఫేస్‌వాష్, సబ్బులు, మందులు తయారు చేయాలి. గో – ఉత్పత్తులు పెరిగితే గోశాలలు పెరుగుతాయి. గోశాలలు పెరిగితే గోహత్యలు తగ్గిపోతాయి. ప్రతి సంవత్సరం గో– ఉత్పత్తుల ద్వారా 10 కోట్ల రూ॥ల ఆదాయం వస్తుంది. గోమూత్రం ద్వారా అనేక రకాల ఔషధాలు తయారు చేయాలి. అప్పుడు గ్రామాలలో 5 రూ॥లకు లీటరు చొప్పున గోమూత్రం అమ్మడం జరుగుతుంది. గోహత్య నిలిచిపోతుంది.

హిందూ ఓ.బి.సి. రిజర్వేషన్ 27 శాతం నుండి చీల్చి 4.5 శాతం రిజర్వేషన్‌ను ముస్లింలకు కేటాయించింది ప్రభుత్వం. మైనార్టీల ఓట్ల ప్రలోభంలో చిక్కుకున్న ప్రభుత్వం హిందూజాతికి అన్యాయం చేయాలని చూస్తున్నది. 2004 సం॥రంలో రాజేంద్ర సచ్చార్ కమిటి, 2005 సం॥రంలో రంగనాథ మిశ్రకమీషన్ ముస్లింలను, క్రైస్తవులను కూడా వెనుకబడిన ఓబిసిలుగా గుర్తించాలని తప్పుడు నివేదిక ఇచ్చింది.

రాజ్యాంగం 16వ ఆర్టికల్ ప్రకారం సామాజికంగా వెనుకబడిన వారుగా ఓ.బి.సి.లకు 27 శాతం రిజర్వేషన్ కల్పించింది. ముస్లింలలో, క్రైస్తవులలో కులాలు లేవు. ఆర్థికంగా వెనుకబడలేదు. ప్రభుత్వం హిందువుల రిజర్వేషన్‌లను చీల్చి మతం ఆధారంగా మైనార్టీలకు ఇవ్వడం రాజ్యాంగవిరుద్ధం. మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తే, మతమార్పిడికి ద్వారం తెరిచినట్లవుతుంది. హిందువుల విద్య, ఉద్యోగాలను హరింపజేస్తున్న ఈ రిజర్వేషన్ల అసలు స్వరూపాన్ని బయటపెట్టడానికి, కరపత్రాలు తయారు చేసి పంచాలి. సభలు, సమావేశాల ద్వారా ప్రచారం జరగాలి.

మతం ఆధారంగా క్రైస్తవులు, ముస్లింల జనసంఖ్య ఆధారంగా ఇప్పుడున్న 20 కోట్ల మందికి 15 శాతం రిజర్వేషన్ కల్పిస్తుంది ప్రభుత్వం. 6 శాతం ఓబిసిల నుండి 9శాతం ఓపెన్ మెరిట్ నుండి చీల్చి ఇస్తుంది. భవిష్యత్తులో వారి సంఖ్య 40 కోట్లు పెరిగితే జనసంఖ్య ఆధారంగా 30 శాతం ఇవ్వాలి. అప్పుడు ఈ రిజర్వేషన్లు ఓబిసి, ఓపెన్, మెరిట్, యస్‌సి, యస్‌టి నుండి చీల్చి ఇవ్వవలసి వస్తుంది. ఈ విధంగా కుట్ర, కుతంత్రాలతో ప్రభుత్వం హిందువుల రిజర్వేషన్లను చీల్చి మైనార్టీలకు ఇవ్వాలని చూస్తున్నది. అందుకు హిందువుల జీవనోపాధిని (ఉద్యోగం) విద్యను కాపాడండి ఉద్యమాన్ని చేపట్టాం. మన డిమాండ్లు నెరవేరేవరకు ఉద్యమం కొనసాగిస్తాం.

**మన డిమాండ్లు :** 1. రాజేంద్ర సచ్చార్ కమిటి, రంగనాథ మిశ్ర కమీషన్ తప్పుడు రిపోర్టులను రద్దు చేయాలి; 2. ఓ.బి.సి. నుండి ముస్లిములకు కేటాయించిన 4.5 శాతం రిజర్వేషన్‌ను వెనుకకు తీసుకోవాలి; 3. హరిజన జాతుల నుండి ముస్లింలకు, క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించకూడదు; 4. గిరిజన జాతి రిజర్వేషన్ నుండి క్రైస్తవులను తొలగించాలి; 5. ఇస్లాంలో, క్రైస్తవంలో కులాలు లేవు. ఓ.బి.సి. రిజర్వేషన్‌న్ చీల్చి వారికి ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించకూడదు.; 6. ఓ.బి.సి., హరిజన, గిరిజన, జాతుల ఓపెన్ మెరిట్ నుండి మైనార్టీలకు రిజర్వేషన్లు ఇవ్వకూడదు.; 7. భారత రాజ్యాంగం – మతం ఆధారంగా రిజర్వేషన్ కల్పించడాన్ని తిరస్కరిస్తున్నది. మతం ఆధారంగా రిజర్వేషన్ కల్పించాలని నివేదిక ఇచ్చేవారికి వ్యతిరేకంగా దేశద్రోహ కేసు నమోదు చేయాలి.

బ్యాంకుల్లో కూడా హిందువుల పట్ల వివక్షత జరుగుతుంది. బ్యాంకులో రామారావుకు 6 లక్షల అప్పు లభిస్తుంది. 13 శాతం వడ్డీ చెల్లించాలి. రహీంకు 9 లక్షల అప్పు లభిస్తుంది. 6 శాతం వడ్డీ చెల్లించాలి. రామారావు వ్యాపారం దెబ్బ తింటుంది. రహీం వ్యాపారం వృద్ధి చెందుతుంది.

హిందువుల జీవనోపాధి, విద్య, గోవులు, మందిరాలు, హిందూ అమ్మాయిలు రక్షింపబడాలంటే కార్యకర్తలుగా హిందూ సమాజానికి సేవ చేయాలి. ధర్మ రక్షానిధిగా, ప్రతి హిందువు తన ఆదాయంలో ప్రతి నెల కనీసం ఒక శాతం ధనాన్ని సమర్పించాలి. అప్పుడే మన ధర్మం, మన సమాజం సురక్షితంగా ఉండగలుగుతాయి.

# మన అందరి పూర్వీకులు ఒక్కటే

***మనందరి ఆత్మలు పరమాత్మ యొక్క అంశలే. అయితే ఈ భేదభావం ఎందుకు?***

**- డా॥ ప్రవీణ్ భాయి తొగడియా**

మనమందరం హిందువులం. అంటే హిందూ జీవనాన్ని గడుపుతున్నాము. హిందూ పద్ధతులను ఆచరిస్తున్నాం. హిందువు శ్రద్ధను అనుసరించి భగవంతుడు ఉన్నాడు. అవును - అతనికి స్వరూపం లేదు. అందువలన భగవానుడు త్రిగుణాతీతుడు. అంటే అవ్యక్తుడు. నేను ఒకటి నుండి అనేకం కావాలని అవ్యక్త, త్రిగుణాతీత బ్రహ్మకు కోరిక కలిగింది. అతడు సృష్టి నిర్మాణానికై ఒక ప్రచండ శబ్దం చేశాడు. దానిని మనం బ్రహ్మనాదం లేదా నాదం అంటాము. ఈ నాదమే ఓం ఒకటి నుండి అనేకం అయ్యే సంకల్పం. ఈ సంకల్ప సమయంలో ప్రచండ శబ్దం వచ్చింది - అదే ఓం. అందువలన మనమందరం హిందువులము జైన, బౌద్ధ, సిక్కు ప్రతి సత్కర్మ ఆచరించే సమయంలో ఓంకారాన్ని ఉచ్చరించి, మనం మన జీవనాన్ని సృష్టి ప్రారంభంతో చేర్చుతాము.

సృష్టి నిర్మాణం తర్వాత మనో సంకల్పం నుండి మానవ సృష్టి జరిగింది. ఋషి మునులు, ఋషి పత్నులు (స్త్రీ, పురుషుడు) ప్రకటించబడ్డారు. వీరందరికి జన్మ లేదు, మృత్యువు లేదు. అందువలన సృష్టి ముందుకు పెరగలేదు. నిలిపివేయబడింది. ప్రజాపతి ప్రార్థనను అంగీకరించి భగవానుడు పృథ్విపై అర్ధనారీశ్వర స్వరూపాన్ని ప్రకటించాడు. దీనితో సృష్టి ఆగిపోవడం దూరం అయింది. ఈ స్వరూపమే శివుడు మరియు శక్తి. ఈ శక్తి నుండి అనేక (దేవీలు) శక్తులు ప్రకటితమయ్యాయి. ఒక దేవితో ఒక ఋషికి వివాహం జరిగింది. ఋషి, మరియు ఋషి పత్నికి సంతానం అయింది. ఈ సంతానం కొరకు ఋషి అతని గోత్రం (ప్రథమంగా పూర్వీకుడు, ఈ దేవి వారి కులదేవతగా అయ్యారు) ఈ విధంగా గోత్రం - గోత్రీ జరిగింది. గోత్రం అంటే బ్రాహ్మణుల వంటిది కాదు. ఇది ప్రథమ పూర్వీకుడు అదే గోత్రం. హిందువులందరికి ప్రథమ పూర్వీకులు ఉన్నారు. (నన్ను 1995లో సబర్మతీ జైలులో ఉంచడం జరిగింది. దానిలో ఇద్దరు దళితుల సమాజం వారు, ముగ్గురు క్షత్రియులు ఉన్నారు. వీరందరి గోత్రాలు అడిగినప్పుడు వీరందరు ఒక పూర్వజుని వారే అని

తెలిసింది. అంటే మన అన్ని కులాల హిందువుల పూర్వీకులు ఒక్కటే. మళ్ళీ ఈ భావభేదం ఎందుకు? ఈ పూర్వీకులు ఋషులు కూడా ఒకే ఒక పరమేశ్వరుని నుండి ప్రకటిత మయ్యారు. ఏ కులానికి చెందిన హిందువులైనా ఒకే పరమాత్మ సంతానమే అని దీని అర్థం. మనందరి ఆత్మలు ప్రారంభజన్మతో ఉన్నవే. కాని ప్రారంభంలోని మొదటి జన్మలో ఈ ఆత్మలు ఎక్కడి నుండి వచ్చినవి?

ఒక విషయాన్ని మళ్ళీ చెబుతాను. భగవానుడు త్రిగుణాతీతుడు, అవ్యక్తుడు అయితే ఏ రూపంలో ఉండేవాడు? ఈనాటి విజ్ఞానపరంగా చెప్పాలంటే ఎనర్జీ (శక్తి) స్వరూపంలో ఉండేవాడు. భగవానుడు ఒకప్పుడు స్వరూపరహితంగా అంటే జ్యోతిర్మయి ప్రకాశ పుంజం – శక్తిపుంజం స్వరూపంలో ఉండేవాడు. దాని నుండి కోట్లాది అలాగే అరబ్‌ల కంటే అధిక జ్యోతుల నుండి ఆత్మ (శక్తి – ఎనర్జీ) స్వరూపం దాల్చింది. ఒకటినుండి అనేకం కావాలనే పరబ్రహ్మ కోరిక మేరకు జ్యోతిపుంజం నుండి అనేక జ్యోతులు (ఎనర్జీ – ఆత్మస్వరూపం) పంచమహాభూతాల దేహాన్ని ధరించాయి. ఈ విధంగా మానవ దేహాలన్నింటిలో ఆత్మ యొక్క జ్యోతిపుంజం అంటే పరమాత్మ నుండి వచ్చిన మన అందరం పరమాత్మ అంశం యొక్క సంతానమే. మళ్ళీ ఈ భేదభావం ఎందుకు?

ఆ విధంగా మన పూర్వీకులు ఒక్కటే. మన అందరి ఆత్మలు ఒకే పరమాత్మ నుండి వచ్చాయి. ఆత్మకు ఎలాంటి కుల, లింగ భేదం లేదు. ఈలాంటి సత్యాలను తెలుసుకున్నట్లయితే సమాజంలో ఉచ్ఛ – నీచాల యొక్క అస్పృశ్యత ఉండదు. మళ్ళీ ఎందుకు ఉంది? ఏ హిందూ ధర్మంలో అందరి పూర్వీకులు ఒక్కటే అని చెప్పబడిందో, ఏ హిందూ ధర్మంలో అందరి ఆత్మలు ఒకే పరమాత్మ నుండి వచ్చాయి అని చెప్పబడిందో, అలాంటి హిందూ ధర్మం పేరున అస్పృశ్యత ఏ విధంగా ఉండగలుగుతుంది?

ఇక్కడ రెండవ విషయం గమనిద్దాం. హిందూ ధర్మం యొక్క అనేక పురాణాలలో అస్పృశ్యత విషయం వస్తుంది. అది కూడా సత్యమే. కాని పురాణాలే అంతిమ సత్యం కావు. వేదప్రమాణమే అంతిమ సత్యము. పురాణాలు, వేదాలే కాకుండా ఇతర అన్ని గ్రంథాలలో వ్రాయబడిన విషయంలో కేవలం వేదమే అంతిమ ప్రమాణం. వేదాలలో ఉచ్ఛ – నీచ, అస్పృశ్యత విషయం ఎక్కడా లేదు.

**ప్రవచనంలోని ప్రముఖ అనుకరణీయ అంశాలు:**

- మనందరికి వేదమే అంతిమ సత్యం. వేదాలలో ఎక్కడ కూడా అస్పృశ్యత (అంటరానితనం) గురించి వ్రాయబడలేదు.
- వేద విరుద్ధమైన ఏ విషయం కూడా మనకు ఆమోదయోగ్యం కాదు.
- ప్రస్తుతం అన్ని స్మృతులు (మనుస్మృతితో సహా) అప్రస్తుతాలు. ఇప్పుడు భారత్‌లో ఒకే భీమ స్మృతి ఉంది. అంటే డా॥ బాబా సాహెబ్ రచించిన భారతీయ రాజ్యాంగము.
- దళితులను వ్యతిరేకించే, సామాజిక అనమానతలను పెంచిపోషించే ఎలాంటి విషయం మనకు ఆమోదం కాదు.
- రాజ్యాంగం ప్రకారం అస్పృశ్యత అంతం చేయబడింది. కాని వ్యవహారంలో అస్పృశ్యత కనబడడం లేదా? తప్పక కనబడుతుంది. ఎందుకు అలా జరుగుతుంది?
- మానసిక అస్పృశ్యత కూడా పాపమే. దానిని దూరం చేయడం అత్యవసరం.
- దళితులే సామాజిక అసమానత్వాన్ని అనుభవిస్తున్నారు. అలాంటప్పుడు సమరసతా కార్యక్రమాలన్నీ అట్టడుగు జాతుల సమాజంలో చేయడమే శ్రేయస్కరంగా ఉంటుంది.
- దళితులపై అత్యాచారం జరుగుతున్న సమయంలో అట్టడుగు జాతుల కార్యకర్తలను సక్రియంగా తయారు చేయాలి.
- అస్పృశ్యతను తొలగించడానికి గొప్ప ఉద్యమాన్ని ప్రారంభించాలి.
- అస్పృశ్యతను ఖండించే ప్రతిజ్ఞ మరియు సమరస సమాజాన్ని నిర్మాణం చేసే సంకల్పం తీసుకోవాలి.
- సామాజిక అసమానత్వాన్ని అనుభవించే దళితులు ఎక్కడ కూడ, జాతి విరోధ మిషనరీల బలప్రయోగం ముందు మోకరిల్లకుండ, వారి పట్ల జాగ్రత్త వహించాలి.
- విద్య సామాజిక వికాసం యొక్క శస్త్రము. అందువలన దళితులలో విస్తృతమైన

విద్యా ఉద్యమాన్ని చేపట్టాలి.

- దళితులుకు ఉచితంగా (శుల్క లేకుండా) ట్యూషన్ క్లాస్, పర్సనల్ కోచింగ్ సెంటర్, నిర్బలులు మరియు చురుకైన విద్యార్థులకు సహాయం, పిడికెడు బియ్యం యోజన, మొదలగు సేవలు అందించే ప్రకల్పాలను కొనసాగించాలి.
- సమరసతను నిర్మాణం చేయడానికి సంకల్పం చేయాలి.
- ఏ హిందువు భోజనం లేకుండా ఉండకూడదు.
- ఏ హిందువు ఔషధం (మందులు) లేకుండా ఉండకూడదు.

(సామాజిక సమరసత ఉద్యమం గుజరాత్‌లో జరిగిన సమావేశంలో డా॥ ప్రవీణ్‌భాయి తొగడియా యొక్క ఉపన్యాసం నుండి కొన్ని అంశములు)

---

*(45వ పుట తరువాయి)*

ఈ యాత్ర వివిధ రకాల వివాదాల నుండి దూరంగా ఉండడాన్ని యాత్రముహూర్తం ఎల్లప్పుడు ఒకే రోజున జరగాలి. యాత్ర మూహూర్తం మార్పు చేస్తే అనవసర వివాదాలు పుట్టుకొస్తాయి. హిందువుల విశ్వాసం ప్రకారం యాత్రా ముహూర్తం జ్యేష్టపౌర్ణిమ.

ఈ సంవత్సరం యాత్రికుల సంఖ్య సుమారు 7 లక్షలకు చేరింది. రాబోవు సంవత్సరం ఈ సంఖ్య 10 లక్షలకు చేరవచ్చు. కాలవ్యవధిని 30–35 రోజుల వరకు గడవు విధిస్తే యాత్రికులందరికి దర్శించుకునే అవకాశం లభించదు. ప్రతి యాత్రికునికి మంచు లింగాన్ని దర్శించుకునే అధికారం హక్కు ఉంది. బోర్డు అధికారాల ద్వారా యాత్రికునికి దర్శించుకునే అవకాశం లేకుండా చేయడం అతని అధికారాన్ని హరించడమే అవుతుంది. ప్రతి యాత్రికుడు మంచు లింగాన్ని దర్శించుకునే రాజ్యాంగ అధికారాన్ని రక్షించవలసిన బాధ్యత బోర్డుది,

బోర్డు – చారిత్రక నిర్మాణాన్ని, వ్యవస్థను కాపాడాలి. తన అధికార పరిమితిలో పనిచేయాలి. యాత్రికుని అధికారంలో జోక్యం చేసుకోకూడదని ప్రతి నిధి మండలి భావిస్తున్నది. ప్రతి నిధి మండలిలో ప్రాంత అధ్యక్షులు డా॥ రమాకాంత్ దుబే, ప్రాంత కార్యదర్శి శ్యాంజీ గుప్త, మహా నగర్ అధ్యక్షులు డా॥ వి.కె. గుప్త పాల్గొన్నారు.

# గతం - స్వగతం

- డి.జి.విజయలక్ష్మి

మొట్టమొదటి మహిళా దినోత్సవం 1909 సం॥ ఫిబ్రవరి 28న జరుపుకోవాలని సోషలిస్టు పార్టీ వాళ్లు ప్రకటన చేయటంతో జరిపింది అమెరికా మాత్రమే. ఆ తర్వాత 1910 ఆగస్టులో కోపెన్‌హేగెన్‌లో "అంతర్జాతీయ మహిళా సదస్సు ఏర్పాటైంది. దీన్ని చూసి జర్మనీలో వుండే సోషలిస్టులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చేయాలని ప్రతిపాదించారు. దీని కోసం లూయిడ్ జీడ్, లారా జెక్టిన్ మొ॥ వారి కృషితో దాదాపు 17 దేశాల నుండి 100 మంది మహిళా ప్రతినిధులు దీన్ని ఆమోదించారు. మహిళలకు సమాన హక్కులు సాధించటం దీని వెనక వున్న లక్ష్యం.

1911లో మార్చి 18వ తేది అంతర్జాతీయ మహిళాదినోత్సవంగా జరపాలని నిర్ణయించుకున్నారు. దీనిని ఆస్ట్రియా, డెన్‌మార్కు, జర్మనీ, స్విడ్జర్లాండు దేశాలకు చెందిన 10 లక్షల మంది మహిళలు మొదటి సారి జరుపుకున్నారు. ఆ సందర్భంగా మహిళలకు ఓటు హక్కు ఇవ్వాలని ఉద్యోగం చేసే హక్కు ఇవ్వాలని లింగ వివక్ష వుండకూడదని ప్రదర్శనలు జరిపారు. అమెరికాలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి చివరి ఆదివారం జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవటం ప్రారంభించారు.

1913లో రష్యామహిళలు తొలిసారిగా ఫిబ్రవరి చివరి ఆదివారం వారికి సంబంధించినంత వరకు ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. 1917లో రష్యాలో స్త్రీ స్వేచ్ఛ గురించి విప్లవం జరిగాక, దాని కొనసాగింపుగా, చేసిన కృషిలో భాగంగా లెనిన్, ఫిబ్రవరి చివరి ఆదివారం జాతీయ సెలవుదినంగా ప్రకటించటం జరిగింది. అందుకు కారణమైన వారిలో ప్రథమురాలు అలెగ్జాండీరాకోలన్‌తాయ్. కాని 1965 వరకు కూడా అవేవి అమలులోకి రాలేదు.

1968మే 8న రష్యా ప్రెసీడియం దీనిని సెలవు దినముగా మళ్లీ ప్రకటించింది. ఆ సందర్భంగా సమాజంలో మనుషుల మధ్య సత్సంబంధాలు వుండటంలో, శాంతి నెలకొల్పటంలో స్త్రీలతోడ్పాటు ఎంతైనా వుందని ప్రెసీడియం ఈ నిర్ణయం చేసింది.

ఇక చైనా 1922లో, స్పెయిన్ 1936లో, మహిళాదినోత్సవాలు జరుపుకున్నాయి. 1949లో చైనా కౌన్సిల్ మార్చి 8 ని అధికారికంగా మహిళా దినోత్సవంగా ప్రకటిస్తూ, స్త్రీలు ఆ రోజు సెలవు తీసుకోవచ్చునని ప్రకటించారు. 1975 ఐక్యరాజ్య సమితి మహిళా సంవత్సరంగా ప్రకటించి ప్రముఖంగా జరపటం మొదలు పెట్టింది. 1977లో ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మహిళ హక్కుల కోసం, ప్రపంచ శాంతికోసం మార్చి 8ని మహిళాదినోత్సవంగా ప్రకటించింది. ఏ దేశమైనా, ఏ జాతి స్త్రీ అయినా సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎందుర్కొనే స్థాయి స్త్రీలకు కల్పించాలనే దృక్పథంతోనే ఐక్యరాజ్య సమితి ఈ నిర్ణయం తీసుకున్నది.

2010లో ఐక్యరాజ్య సమితి జరిపిన మహిళాదినోత్సవం ప్రత్యేకదృష్టిని కల్గివుంది. సైనికుల ఘాతుకచర్యలకు, లైంగిక వేధింపులకు గురైన మహిళలను, దానివల్ల కల్గిన దుష్ఫలితాలను ప్రభుత్వ దృష్టికి తేవటమేకాక, వారి సంరక్షణకు మార్గదర్శక సూత్రాలను కూడ చెప్పి మహిళలకు మేలు చేసింది.

2011 మార్చి 8న నూటికి పైగా దేశాలు నూరవ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరిపాయి. అమెరికా అధ్యక్షుడు ఒబామా నూరవ మహిళా దినోత్సవం జరిపిన మార్చి 8ని మహిళా చారిత్రకమాసంగా ప్రకటించారు. అంతే కాదు ఐ.సి.ఆర్.సి (ఇంటర్‌నేషనల్ కమిటీ ఆఫ్ ది రెడ్‌క్రాస్) దేశపు చరిత్రను తీర్చిదిద్దటంలో మహిళల పాత్ర అసాధారణమైనదని అంటూ, ఆ రోజున మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు అణచి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడండి అని ప్రభుత్వానికి మనవి చేసింది.

పాపం ఆయా దేశాల్లో స్త్రీలు స్వేచ్ఛకోసం పోరాటాలు, ఓటు హక్కు కోసము ఉద్యమాలు చేసి సాధించుకున్నారు. కాని మన దేశంలో అలాంటి దుస్థితి లేదు. స్వతంత్రానికి పూర్వం పరాయిపాలనలో భద్రత కోసం పరదాలమాటుకు నెట్టబడింది కాని అంతకుముందు రాజ్యాలేలిన ధీశాలి స్త్రీ. స్వతంత్రం తర్వాత స్త్రీలకు ఓటు హక్కు కోసం పోరాడే అవసరం రాలేదు. స్త్రీ అభ్యుదయానికి విద్యా ఉద్యోగాలో

రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. దినసరి కూలి పని నుండి ప్రధాన మంత్రి పదవి దాక అన్నిటా మహిళలున్నారు. అయితే ఈ శాతం పెంచే దిశగా కృషి చేయవలసిన అవరమెంతైనా వుంది..... ఉపన్యాసం అనర్గళంగా సాగుతోంది. వక్త కూడా మహిళ మహోత్సాహంతో చెప్తోంది. వింటున్న నాలో మెదిలిందొక ప్రశ్న....

ఈ దేశంలో స్త్రీలకు సమస్యలే లేవా? అని. వున్నట్లే కన్పిస్తున్నాయి. కాని ఇక్కడి స్త్రీలు వాటిని సమ్యస్యలుగా గుర్తించరు. కారణం పుట్టుకతోనే నరనరాల్లో జీర్ణించుకున్న ఆధ్యాత్మికత. దేవుడి దయతో అన్నీ సర్దుకుంటాయని విశ్వసిస్తూ తమవంతుగా ఏం చేయ్యాలో అది చేస్తారు కాని పోరాటాల బాట ఎక్కాలనుకోరు అధికశాతం. మన సంస్కృతి వల్ల సంక్రమించిన భావజాలం అంతులేని సహనాన్నిచ్చి పేదవి విప్పనివ్వలేదు.

అయితే స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల తర్వాత స్త్రీల విద్యాశాతం పెరగటంతో ఈ స్థితిమారిందనే చెప్పాలి. భార్యాభర్తలిద్దరూ సంపాదించటం, "హమ్‌దో, హమారేదో" అనే ప్రభుత్వ నినాదాన్ని పాటిస్తూ కన్న ఇద్దర్ని వివక్ష లేకుండా పెంచటం, తమ ఆదాయాన్ని ఇద్దరికి సమంగా ఇవ్వటం, సమంగా చదివించటం కారణంగా పరిపూర్ణ స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరుగుతున్నయువత సమస్యలను గుర్తించగల, ఎదుర్కోగల సామర్థ్యాన్ని కూడ కల్గివుంది. అంచేత నేటి స్త్రీ తనను తాను మల్చుకుంటూ, కుటుంబాన్ని కూడ ఉన్నతంగా తీర్చిదిద్దగల సర్వసమర్ధ. విద్యా, ఉద్యోగ, వాణిజ్య, వైజ్ఞానిక, సామాజిక, రాజకీయ రంగాలన్నింటిలోనూ తన సమర్ధతను చాటుతూ, స్వీయతాముద్రతో ఇతరదేశాలు ఈర్ష్యపడేస్థాయికీ ఎదిగిందనటంలో సందేహం లేదు.

అయినా రెండు సమస్యలు ప్రధానంగా స్త్రీలను పట్టి పీడిస్తున్నాయని చెప్పక తప్పదు. ఒకటి వరకట్నం రెండు లైంగిక వేధింపులు. వీటిని అధిగమించాలంటే స్త్రీలు స్వయంసిద్ధం కావాలి. కుటుంబానికి కేంద్ర బిందువైన స్త్రీ తన బిడ్డకు కట్నం ఇవ్వను. కొడుకుకు తీసుకోను అని ప్రతిజ్ఞ తీసుకుంటే ఒకటో సమస్య సమసిపోతుంది. ప్రతి స్త్రీ ఇలాంటి నిర్ణయం తీసుకున్నప్పుడే ఇది సాధ్యం!

ఇక రెండో సమస్యకు కారణం సాంస్కృతిక కాలుష్యం. స్త్రీలను వెకిలిగా, అసభ్య వస్త్ర ధారణతో చూపిస్తూ, అశ్లీలపదజాలంతో ఊదరగొట్టే సినిమాలు, టీవీలు ఇంటర్‌నెట్‌లు ఈ కాలుష్యానికి మూలకారణమని చెప్పక తప్పదు. ప్రస్తుతం ఇంటర్‌నెట్‌లో 25 లక్షలకుపైగా అశ్లీల వెబ్‌సైట్లు వున్నాయి. అవి చూసే వారి సంఖ్యను , వారి మానసిక స్థితిని తల్చుకుంటేనే ప్రమాదం ఏ స్థాయిలో పొంచి వుందో అర్థమౌతుంది. ఇది గమనించి తల్లిదండ్రులు తమ బిడ్డల్ని సరిదిద్ద గల్గితే ఈ సమస్య తీవ్రత తగ్గుతుంది. చట్టాలు, కోర్టులు లాంచనంగాకాక లాఘవంగా స్పందిస్తే పూర్తిగా తగ్గుతాయి" నా ఆలోచనలకు బ్రేకు పడింది. ఉపన్యాసం పూర్తయిందేమో అందరూ చప్పట్లు కొడుతుంటే నేనూ చెయ్యికలిపాను.

---

# "హిందువులు మా యొక్క పూర్వీకులు" అని ముస్లింలు మరియు క్రైస్తవులు ప్రకటన చేయాలి

**- డా॥ స్వామి**

అఖండ హిందూస్థాన్ మోర్చా ద్వారా బి.ఎల్. శర్మ 'ప్రేమ్ సింహ్ శేర్', అ.హి.మో. సంస్థాపకులు, మాజీ పార్లమెంటు సభ్యుల యొక్క 83వ మరియు అభయ్ భారత్ (వైచారిక పత్రిక) యొక్క 11వ సంవత్సరం సందర్భంగా ఒక గొప్ప ఉత్సవం ఏర్పాటు చేయబడినది. కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన ఈ భవ్య ఉత్సవం ఉద్ఘాటనలో చంద్రపాల్‌సింగ్ భదౌరియా (సమాజ సేవకులు) ద్వారా దీపప్రజ్వలన చేయబడింది. ముఖ్య అతిథి ప్రొ. రజినీ అబ్బీ మహాపౌర్, సర్దార్ పరమ్‌జిత్ సింగ్, బక్షీ అధ్యక్షులు, సిఖ్ బ్రదర్‌హుడ్ ఇంటర్‌నేషనల్, సుభాష్ కపూర్, ఉపాధ్యక్షులు హిందూ పరిషత్, శ్రీ కరణ్‌సింగ్, శాసనసభ్యులు మరియు గౌరవనీయ అతిథులు పాల్గొన్నారు.

ముఖ్యవక్త డా॥ సుబ్రహ్మణ్యస్వామి (జనతాపార్టీ అధ్యక్షులు) ఈ విధంగా సలహా ఇచ్చారు :"హిందువులు మా యొక్క పూర్వీకులని ముస్లింలు మరియు క్రైస్తవులు ప్రకటన చేయాలి" కొన్ని రోజుల క్రితం శియా – సూఫీల సమ్మేళనంలో వారు ఈ విధంగా అన్నారు – 'హిందూస్థాన్ మాది. ఎందుకంటే 95 శాతం ముస్లింలు హిందువుల నుండే ఉన్నారు. ఒకవేళ ఈ భావన అందరిలో వస్తే మనం ఒకే కుటుంబానికి చెందినవారము కాగలము."

# మాతా అమృతానందమయి

## ధర్మసేవా పరాయణి

- డా॥ బొడ్డుపల్లి మాణిక్యాచార్యులు

(గత సంచిక తరువాయి)

సంతానం వెలివేసిన వృద్ధులకు వృద్ధాశ్రమము మొదలెట్టారు. అమ్మ చిన్ననాటనే తల్లిపెట్టిన అన్నంను బజారులో వున్న ఆకలిగొన్న భిక్షగారితో పంచుకొనేది. కాబట్టి అన్నార్థులకు నిత్యఅన్నదానం ప్రారంభించారు.

**అమృతనిధి**:- 1998 నుండి భర్త, సంతానం ఆధారం లేని బీద మహిళలకు యావద్భారత దేశంలో నెలసరి ఆర్థిక సహాయము అందించు వ్యవస్థనే అమృతనిధి. ఇప్పుడు వృద్ధ పురుషులు, వికలాంగులకు కూడ నెలసరి పెన్షన్‌గా అమ్మ అందిస్తున్నారు. ఇలాంటి పెన్షన్ పొందేవారు భారత దేశం మొత్తంలో 50,000 పైననే వున్నారు. ప్రభుత్వ సహాయము అవసరమున్న అభాగ్యులకు చాలా మందికి అందదు. అట్టి వారికే అమ్మ ఆశ్రమం తరపున వారి జీవితాంతం సహాయం అందిస్తారు.

**అమృతశ్రీ:-** అధారం మహిళలకు కుటీర పరిశ్రమలు తెరిపించి అందు ప్రశిక్షణ చేయించి వారి స్వయం ఉపాధికి తోడ్పడుతున్న సంస్థ అమృత శ్రీ. ఇంట్లో ప్రతిదినం వాడే వస్తువులు తయారు చేసి వాటి అమ్మకాలు కూడా చేపడుతారు. అప్పడాలు, పచ్చళ్లు, కాగితపు కవరులు, క్యాండల్స్ మొదలగు అనేక వస్తువుల తయారు చేస్తారు.

**వ్యవసాయ ధారులకు:-** కష్ట కాలాల్లో, వరదలు, సునామీ, కరువు వచ్చినపుడు ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటూ, అప్పుల వత్తిడితో ఆత్మహత్యలు చేసుకొనకుండా వారి ఆత్మ విశ్వాసము పెంచి బీద కుటుంబాలకు తగు సహాయము కూడా ఆశ్రమం వారు ఆందిస్తారు.

మాతా అమృతానందమయి సమాజములో వివిధ రకాల కష్టాలు ఎదుర్కొనుచున్న వారికి స్వయం కన్నతల్లిగా బిడ్డలను ఆదుకున్నట్లు ఆదరించి అమృత స్వరూపమైన ప్రేమను, వాత్సల్యమును పంచుతూ చేస్తున్న సేవకు ఎట్టి షరతులు లేవు, మతపరమైన నిబంధనలు లేవు.

ఈ సందర్భమున కలకత్తాలో క్రైస్తవ మిషనరీలు చేస్తున్న సేవ, సునామీ ప్రభావత ప్రభావిత ప్రాంతాల్లో మతమార్పిడికి ఒప్పుకున్న వారికే తమ సహాయాన్ని అందిస్తామన్న చర్చి మిషనరీలు పెట్టిన షరతులు జ్ఞాపకం చేయడం ఉచితంగా తోస్తుంది. మాతా అమృతానందమయి యుఎస్ఎ అమెరికా ప్రకృతి భీబత్సం సమయంలోగాని, మనదేశంలోగాని ఎప్పుడైన కేవలం మానవతా దృక్పథంతోనే సహాయం అందిస్తున్నారు.

దీని ద్వారా దరిద్రనారాయణ సేవగానే పనిచేస్తున్నారు. ప్రతిఫలం తన పేరుప్రఖ్యాతులు గాని, మతపరమైన లాభాపేక్షగాని ఇసుమంతైన లేదు. దుఃఖిత పేదవారికి, కులమతాలకతీతంగా, సర్వస్పర్శిగా అందిస్తున్న సహాయము అనన్య సామాన్యమైనది. ఇలాంటి మాతా అమృతానందమయికి భారతరత్న ఇచ్చినచో ఆ బిరుదుకు పవిత్రత ఘనత చేకూరగలదు. మత మార్పిడే ధ్యేయంగా సేవచేసిన మదర్‌థెరిసా కంటె అమ్మ ఆశ్రమసేవలు ఎన్నోరెట్లు ఎక్కువ, సార్వజనీనమైనవి, కేవలం కారుణ్య దృష్టితో చేసినవి.

**నత్వహం కామయే రాజ్యం**
**నస్వర్గం నపుర్భవం**
**కామయే దుఃఖ తప్తానాం**
**ప్రాణినా మార్తినాశనం ॥** – *రంతిదేవుడు.*

---

## మాత – గోమాత

**- కొండపాక రంగాచార్యులు**

ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత

ఓ తల్లి గోమాత ఓర్పు అనెడి భూమాత
సర్వదేవతాతీత స్వరూపమే గోమాతా॥
పరోపకారార్థం ఇదం శరీరం అనే
సూక్తియొక్క మూర్తివి ధర్మదేవతామూర్తివి
పంచ భూతమ్ములు సూర్యచంద్రాదులు
గ్రహనక్షత్రమ్ములు గంగాతీర్థములు
సప్తసముద్రమ్ములు సనక సనందనాదులు
అగ్నిమరియు అమృతము త్రివేణి సంగమము
సకలసృష్టిలో గోవు మహామహిమాన్వితమ్ము
భారతీయ సంస్కృతికి – పరతత్వమే గోమాత
మానవుని మనుగడకు – ఆధారమే గోమాత
మన కుటుంబ సభ్యులలో ఒక రూపము గోమాత
నీ పాలను మేమంతా సేవించుచు బ్రతుకంత
చూపింతుము కృతఘ్నత నీ కది రంపపుకోత
నిను హింసించే బ్రతుకులకు క్షంతవ్యత లేదమ్మ
అమ్మా! దయజూపుమమ్మ!
నీ బిడ్డలమోయమ్మ!! ఓ తల్లి గోమాత!!




భాగ్యనగరం వనస్థలిపురం శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ సముదాయ ప్రాంగణంలో తేది 24.2.2012న "హిందూ సంస్కృతి – దేవాలయాల పాత్ర" అనే అంశంపై జరిగిన సదస్సులో డా॥ ప్రవీణ్‌భాయి తొగడియాను సన్మానిస్తున్న డా॥ ప్రభాకర్, చిత్రంలో శ్రీ అశోక్ కుమార్ గౌడ్, శ్రీ వి. సురేందర్ రెడ్డి




తేది 10.2.2012న నిజామాబాద్‌లో నూతనంగా ఏర్పాటైన జిల్లా కార్యవర్గం. చిత్రంలో జిల్లా అధ్యక్షులు శ్రీ వైట్ల సుబ్బారావు, శ్రీ గంగాకిషన్ తదితర జిల్లా పదాధికారులు



తేది 18.2.2012న భాగ్యనగరం కోదండరాంనగర్‌లో జరిగిన భాగవత సప్తాహంలో పాల్గొన్నవారు : పురుషులు – శ్రీ యన్.ఆర్.కె. రెడ్డి, శ్రీ వి. రాములు, శ్రీ నరసింహారావు, శ్రీ ఆంజనేయులు, శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ చిదంబర శర్మ. మహిళలు : శ్రీమతి సుభాషిణి, శ్యామల, చంద్రకళ, కృష్ణవేణి




తిరుపతి, తిరుచానూరు శరణాగతిలో 2012 జనవరి 21, 22 తేదీలలో జరిగిన పూర్వాంధ్ర ప్రాంత సమావేశంలోని వేదికపై పూజ్యశ్రీ సత్యపదానంద ప్రభుజీ, పూజ్యశ్రీ పరిపూర్ణానందస్వామి, పూజ్యశ్రీ సమత్వానంద స్వామి, శ్రీ కళ్ళం హరనాథరెడ్డి, శ్రీ వెంకటేశ్వర్లు. వివిధ జిల్లాలనుండి పాల్గొన్న ప్రతినిధులు, ప్రాంత పదాధికారులు




తేది 7.2.2012న నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం, పోతునూరుగుట్టలో జరిగిన పునరాగమన దృశ్యం




తేది 4.2.2012న వనపర్తి జిల్లా బిజ్వారంలో జరిగిన హిందూ ధర్మ సమ్మేళనంలో వేదికపైన శ్రీ ఫణి మోహనరావు, శ్రీ బి.యస్. మూర్తి, పూజ్యశ్రీ సలివేంద్ర సోమేశ్వర స్వామి, పూజ్యశ్రీ జ్ఞానేశ్వరానంద గిరి స్వామి



తేది 19.2.2012న భాగ్యనగరం, ఆర్యనగర్‌లో కుట్టుమిషన్ కేంద్ర ప్రారంభం కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీ గణేశ్ లాల్, వేదికపై డా॥ మాణిక్యాచార్యులు, మాన్యశ్రీ మధుకర విష్ణుదీక్షిత్, శ్రీ యన్. రాంరెడ్డి






తేది 12.01.2012న తూర్పు గోదావరి జిల్లా అడ్డతీగలలో జరిగిన వివేకానంద జయంతి కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ మధుకర దీక్షిత్, శ్రీ పి. పెద్దిరాజు, శ్రీ కన్నా భాస్కర్, శ్రీ యం. హన్మంతరావు, శ్రీ యల్. భుజంగరావు, శ్రీ భావనారాయణ తదితరులు.

బాలికల ఆటల – పాటల దృశ్యం.

## STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT "**VISHWA HINDU**"

Form IV (See Rule - 8)

| | | | |
|---|---|---|---|
| 1. | Place of Publication | : | Hyderabad |
| 2. | Periodity of Publication | : | Monthly |
| 3. | Printer's Name | : | T. Linga Murthy |
| 4. | Whether Citizen of India | : | Yes |
| 5. | Address | : | T. Linga Murthy<br>4-5-212, Vijayasri Bhavan,<br>Koti, Hyderabad - 500 095. |
| 6. | Publisher's Name | : | T. Linga Murthy |
| 7. | Whether Citizen of India | : | Yes |
| 8. | Address | : | T. Linga Murthy<br>4-5-212, Vijayasri Bhavan,<br>Koti, Hyderabad - 500 095. |
| 9. | Editor's Name | : | Ch. Laxminatha Acharyulu |
| 10. | Whether Citizen of India | : | Yes |
| 11. | Address | : | As above |
| 12. | Name and Address of Individuals who own the News Paper | : | T. Linga Murthy<br>Viswa Hindu<br>(Telugu Monthly) |

I. T. Linga Murthy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Hyderabad
01.03.2012

(Sd/-)
**T. LINGA MURTHY**